



**ఈ నెల 29కే గడువు**
**డిసెంబర్ 13న ప్రవేశపరీక్ష**
**ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో**
**నవోదయ విద్యాలయాలు**

# నవోదయకు ఆన్‌లైన్ అప్లై చేసుకోండిలా

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలోని చొప్పదండి, మామునూర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అయితే 2026-27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 29తో గడుగు ముగుస్తుండగా డిసెంబర్ 13న ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు దరఖాస్తుల ఆహ్వానంపై ఆయా విద్యాలయాల ప్రిన్సిపాల్స్ ప్రకటనల్లో వెల్లడించారు. నవోదయకు దరఖాస్తు చేసుకోండిలా...

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మామునూరు జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఇలా చేసుకోవాలి.
- ఆన్లైన్ దరఖాస్తు కొరకు అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఆన్లైన్ దరఖాస్తు www.navo-daya.gov.in లో అందుబాటులో ఉంటుంది. అభ్యర్థి ఆధార్ కార్డు, రెసిడెన్సీ సర్టిఫికెట్ ఉండాలి. అభ్యర్థి ఫోటో తీసుకుని వెళ్ళవలెను. స్కాన్ చేసి అప్లోడ్ చేయవలసి ఉంటుంది. (డాక్యుమెంట్లు అన్నీ జెపిజి ఫార్మాట్లో ఉండాలి).
- అభ్యర్థి, అభ్యర్థి తండ్రి సంతకం (సిగ్నేచర్) తీసుకొని వెళ్ళవలెను.
- అభ్యర్థి చదువుచున్న పాఠశాల గ్రామ పరిధిలో ఉన్నదా లేదా పట్టణ పరిధిలో ఉన్నదా సంబంధిత అధికారి సంప్రదించి ధృవకరించవలెను.
- అభ్యర్థి చదువుచున్న పాఠశాల ప్రాంతం, తల్లిదండ్రుల నివాసం రెండూ ఆయా ఉమ్మడి జిల్లాలోనివై ఉండవలెను.
- రెఫరెన్స్ ఐ.డి. పాస్వర్డ్ కొరకు అభ్యర్థి తండ్రి ఫోన్ నెంబర్ ఇవ్వవలసిన ఉంటుంది.
- అభ్యర్థి 3,4,5 తరగతులు చదివిన పాఠశాల ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల అయి ఉండవలెను.
- ప్రస్తుతం 5వ తరగతి 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతూ ఉండవలెను.
- అభ్యర్థి 01-05-2014 నుండి 31-07-2016 మధ్య జన్మించి ఉండవలెను. అభ్యర్థి పూర్తి విద్యా సంవత్సరంలు చదివి ఉండవలెను. 5వ తరగతి ప్రస్తుతం ఏ జిల్లాలోచదువుతున్నారో తప్పనిసరిగా ఆ జిల్లాలోనే దరఖాస్తు చేయవలెను.
- అభ్యర్థి పాఠశాల మండలం ఏ బ్లాక్ పరిధిలోకి వస్తుందో వెబ్సైట్ చెక్ చేసి ఎంచుకోవలెను. గతంలో నవోదయ పరీక్షకు దరఖాస్తు చేసిన/ వ్రాసిన వారు పరీక్షకు అనర్హులు.




### 29లోగా దరఖాస్తు చేసుకోండి...



**మంగతయారు, ప్రిన్సిపాల్.**
**జవహర్ నవోదయ విద్యాలయం, చొప్పదండి**

2026-27 విద్యాసంవత్సరానికి నవోదయలో ఆరో తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ఈ నెల 29లోగా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలి. జవహర్ నవోదయ పాఠశాలలో మంచి విద్యాబోధన ఉంటుంది. విద్యార్థుల బంగారు భవిష్యత్‌తో నవోదయ మరో మైలురాయి లాంటింది. అర్హత కల్గిన, ఆసక్తి కల్గిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి. డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

# యాపిల్ పండ్లను తొక్కతో సహా తినాల్సిందే





రోజుకో యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అన్న విషయం అందరికీ తెలిసిందే. ఎందుకంటే మన శరీరానికి అవసరం అయిన అనేక పోషకాలు యాపిల్ లో ఉంటాయి. ఈ పండ్లు మనకు సంపూర్ణ పోషణను అందిస్తాయి. దీంతో ఎలాంటి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అందుకనే యాపిల్‌ను రోజుకు ఒకటి చొప్పున తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అందరూ చెబుతుంటారు. అయితే ఇది వాస్తవమే అయినప్పటికీ చాలా మంది యాపిల్ పండ్లపై ఉన్న తొక్క తీసేసి తింటారు. కానీ ఇలా తింటే అనేక పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. యాపిల్ పండ్ల తొక్కలో అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కనుక యాపిల్ పండ్లతో పూర్తి ప్రయోజనాలు పొందాలంటే తొక్కతో సహా తినాల్సిందే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యాపిల్ పండ్ల తొక్కలో పండులో కన్నా విటమిన్ కె 332 శాతం అధికంగా ఉంటుంది.

**అధికంగా విటమిన్ ఎ..**

విటమిన్ కె వల్ల ఎముకలు బలంగా మారడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకడు తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు. పొట్టు తీసిన యాపిల్ కన్నా పొట్టుతో ఉన్న యాపిల్ పండులోనే విటమిన్ ఎ 142 శాతం అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. పొట్టు తీసిన యాపిల్‌తో పోలిస్తే పొట్టు ఉన్న యాపిల్‌లో విటమిన్ సి 115 శాతం అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొల్లాజెన్ అధికంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. అలాగే పొట్టు కలిగిన యాపిల్ లో క్యాల్షియం 20 శాతం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది.

**పొటాషియం కూడా ఎక్కువే..**

పొట్టు కలిగిన యాపిల్ లో పొటాషియం 19 శాతం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. యాపిల్‌ను పొట్టుతో సహా తింటేనే ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయట పడేస్తుంది. కనుక యాపిల్‌ను పొట్టుతో సహా తినాల్సిందే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యాపిల్ పండ్లను తింటే ఫైబర్ అధికంగా లభించి కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి అనిపించదు. దీంతో జంక్ ఫుడ్, ఇతర ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. యాపిల్‌ను పొట్టుతో సహా తింటేనే ఈ ప్రయోజనం లభిస్తుంది.

## అవని

**ఇలా చేయండి..**

యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. క్వర్సెటిన్, కాటెకిన్, క్లోరోజెనిక్ యాసిడ్, ఫ్లేవనా యిడ్స్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు యాపిల్‌లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉండడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. అలాగే క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. దీంతో క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. ఇలా యాపిల్ పండ్లను పొట్టుతో సహా తింటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే ప్రస్తుతం మనకు మార్కెట్‌లో సేంద్రీయ పద్ధతిలో పండించిన పండ్లు లభించడం లేదు. రసాయనాలు వాడి పండించిన పండ్లే అధికంగా లభిస్తున్నాయి. పైగా కొందరు వ్యాపారులు యాపిల్ పండ్లు మెరిసేలా కనిపించేందుకు వాటిపై రసాయనాలు, మైనం రాస్తున్నారు. కనుక చాలా మంది యాపిల్ పండ్లను తొక్కతో సహా తినేందుకు అంతగా ఇష్టం చూపించడం లేదు. కానీ బాగా కడిగి శుభ్రం చేస్తే యాపిల్‌ను తొక్కతో సహా తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు. అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# బొప్పాయి ఆకుల రసంతో.. రోగ నిరోధక శక్తికి చెక్



వర్షాకాలంలో మనకు అనేక వ్యాధులు వస్తుంటాయి. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులతోపాటు దోమల ద్వారా, కలుషిత ఆహారం, నీరు ద్వారా జ్వరాలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడుతుంటారు. సాధారణంగా రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటే ఈ వ్యాధులు మనల్ని ఏమీ చేయలేవు. కానీ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధులకు చెందిన లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. అలాగే ఈ రోగాల బారి నుంచి బయట పడేందుకు సమయం కూడా ఎక్కువగా పడుతుంది. కనుక ఈ సీజన్‌లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి. అలాంటి ఆహారాల్లో బొప్పాయి ఆకులు కూడా ఒకటి. బొప్పాయి ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో బొప్పాయి ఆకులు అద్భుతంగా పనిచేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసాన్ని 5 నుంచి 10 ఎంఎల్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజనం చేసిన తరువాత తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

**ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగేందుకు..**

విష జ్వరాల బారిన పడిన వారిలో సాధారణంగా ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోతుంది. డెంగీ వంటి వ్యాధులు వస్తే ప్లేట్‌లెట్లు ఇంకా ఎక్కువగా వేగంగా నశిస్తాయి. కనుక ప్లేట్‌లెట్లను పెంచేందుకు వైద్యులు మందులను ఇస్తారు. వాటితోపాటు బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాల్సి ఉంటుంది. దీంతో ప్లేటె లెట్లు త్వరగా పెరుగుతాయి. జ్వరం లేదా వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ప్లేట్‌లెట్లు పెరగడంతోపాటు డెంగీ నుంచి త్వరగా కోలుకోవచ్చని తేలింది. కనుక బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాలి. ఈ రసాన్ని తాగితే జీర్ణ శక్తి సైతం పెరుగుతుంది. ఈ ఆకుల్లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. అలాగే ఇతర జీర్ణ సమస్యలు అయిన కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.


**గుండె ఆరోగ్యానికి..**

బొప్పాయి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. విటమిన్ సి కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది కూడా యాంటీ ఆక్సిడెంట్ మాదిరిగానే పనిచేస్తుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఇ, బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో ఉండే సమ్మేళనాలు క్లోమ గ్రంథిలోని కణాలను ఉత్తేజం చేస్తాయి. దీంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను కూడా సరిగ్గా గ్రహించేలా చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి బొప్పాయి ఆకులు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

**లివర్ సమస్యలు ఉంటే..**

బొప్పాయి ఆకుల రసంలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో లివర్ కణాలు సురక్షితంగా ఉంటాయి. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. లివర్‌లోని కొవ్వును కరిగించుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో యాంటీ ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది.

# మెదడుకు మేత



భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నది. తాజాగా, వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా.. 'మెదడు ఆరోగ్యం'పై 'హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్' కొన్ని సూచనలు చేసింది. వాటిని పాటిస్తే.. మెదడు ఆరోగ్యంతోపాటు మానసిక స్థితినీ మెరుగుపరుచుకోవచ్చు.

బ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్స్, సుడోకు లాంటి ఫజిల్స్‌ను పూర్తిచేయడం, చదరంగా ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి. క్రమంతప్పని వ్యాయామం.. మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది. భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా-3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయస్కులలో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది.

# చరిత్ర సృష్టించిన భారత రైల్వే

**దేశంలో మొట్ట మొదటి హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్ ఇదే!**




మన భారత రైల్వే మరో చరిత్ర సృష్టించింది. రోజురోజుకు టెక్నాలజీలలో దూసుకుపోతోంది. ప్రయాణికుల ప్రయాణాన్ని మరింత మెరుగ్గా ఉండేందుకు సరికొత్త రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పుడు హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్ చేశారు.. భారత రైల్వే చరిత్ర సృష్టించింది. శుక్రవారం రైల్వేలు హైడ్రోజన్‌తో నడిచే రైలును విజయవంతంగా పరీక్షించాయి. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ ట్రయల్ నిర్వహించారు. ఆగస్టు చివరి నాటికి భారతదేశంలో మొట్టమొదటి హైడ్రోజన్‌తో నడిచే రైలును నడపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది జింద్-సోనిపట్ మధ్య దాదాపు 90 కి.మీ. దూరం నడుస్తుంది. ఈ హైడ్రోజన్ రైలును కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. టెస్ట్ రన్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీనితో పాటు, దాదాపు 35 ఇలాంటి రైళ్లను నడపడానికి ప్రణాళిక ఉంది. దేశంలో మొట్టమొదటి హైడ్రోజన్‌తో నడిచే రైలు ప్రత్యేకత ఏమిటో తెలుసుకుందాం?

విద్యార్థులకు పండగే.. పండగ.. ఆగస్ట్‌లో వరుస సెలవులు.. వారం రోజులు

ఇది నాన్-ఏసీ రైలు అవుతుంది. దీనికి 2 హైడ్రోజన్ ఇంధన శక్తి ఇంజిన్లు ఉంటాయి. దీనితో పాటు దీనికి 8 ప్యాసింజర్ కార్లు అంటే కోచ్‌లు ఉంటాయి. ఈ రైలును ఉత్తర రైల్వే జింద్-సోనిపట్ ట్రాక్‌పై నడుపుతుంది. దీని వేగం గంటకు 110 కిలోమీటర్లు ఉంటుంది. 1200 హార్స్‌పవర్ ప్రోటోటైప్ హైడ్రోజన్ ఇంజిన్‌ను ఐసిఎఫ్ అభివృద్ధి చేస్తోంది. ఈ రైలు తక్కువ దూరాలను కవర్ చేయడానికి అభివృద్ధి చేసింది. ఐసిఎఫ్ జనరల్ మేనేజర్ సుబ్బారావు డెక్కన్ హెరాల్డ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మొదటి పవర్ కారుగా పిలిచే దీనిని పరీక్షించామని చెప్పారు. రెండవ పవర్ కారును రాబోయే రెండు వారాల్లో పరీక్షిస్తారు. దీని తర్వాత, మొత్తం రైలును పరీక్షిస్తారు. ఇందులో 8 ప్యాసింజర్ రైళ్లు ఉంటాయి. ఆగస్టు 31 నాటికి మొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును నడపాలని ప్లాన్ చేస్తున్నామని అన్నారు. తుది పరీక్షను ఉత్తర రైల్వే నిర్వహిస్తుంది. 2023లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాజ్యసభకు తెలియజేశారు. భారత రైల్వేలు "హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్" చొరవ కింద 35 హైడ్రోజన్-శక్తితో నడిచే రైళ్లను నడపాలని యోచిస్తున్నాయని అన్నారు. ప్రతి రైలుకు రూ.80 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. కొండ మార్గాల్లో మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వడానికి ఒక్కో రూట్‌కు రూ.70 కోట్లు ఖర్చవుతుంది. ఉత్తర రైల్వేలోని జింద్-సోనిపట్ విభాగంలో నడపడానికి సిద్ధంగా ఉన్న హైడ్రోజన్ ఇంధన కణాలతో కూడిన డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (%ణజువీఖ%)ను తిరిగి అమర్చడానికి రూ.111.83 కోట్ల విలువైన పైలట్ ప్రాజెక్ట్ కూడా ప్రారంభించినట్లు చెప్పారు. హైడ్రోజన్ రైళ్ల ప్రారంభ రన్నింగ్ ఖర్చు ఎక్కువగా ఉండవచ్చు. కానీ కాలక్రమేణా అది తగ్గుతుందని భావిస్తున్నారు.

# వందేళ్లు కవరేజీ అందించే పాలసీలు..

**ఎల్ఐసీలో అద్భుతమైన స్కీమ్స్!**




లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో రకరకాల పాలసీలు ఉన్నాయి. మంచి కవరేజీ అందించే పాలసీలు ఉండగా, మంచి రాబడి అందించే పాలసీలు కూడా ఉన్నాయి. పెట్టుబడిదారులకు తమ ఆదాయం పెంచుకునేందుకు ఎల్ఐసీలో పాలసీలు ఉన్నాయి. ఇప్పుడు ఎల్ఐసీలో ఐదు పాలసీలు..

**ఎల్ఐసి జీవన్ శిరోమణి పాలసీ:**

జీవన్ శిరోమణి పాలసీ అనేది నాన్-లింక్డ్, వ్యక్తిగత జీవిత బీమా పొదుపు పథకం. ఇది బాగా సంపాదించే, వారి పెట్టుబడిని కాపాడుకోవాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించింది. మీరు రూ. 1 కోటి బీమా మొత్తంతో పాలసీ తీసుకుంటే,కనీస నెలవారీ ప్రీమియం రూ. 94,000. ఈ ప్లాన్‌లో, మీరు 4 సంవత్సరాలు ప్రీమియం చెల్లించాలి. మీరు నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక లేదా వార్షిక ప్రాతిపదికన ప్రీమియం చెల్లించవచ్చు.

**ఎల్ఐసి జీవన్ ఆనంద్ పాలసీ:**

జీవన్ ఆనంద్ యోజన అనేది తక్కువ ప్రీమియంతో అద్భుతమైన రాబడిని ఇచ్చే టర్మ్ ప్లాన్. దీని ప్రత్యేకత ఏమిటంటే రోజుకు కేవలం రూ.45 పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు భవిష్యత్తులో రూ.25 లక్షల వరకు నిధిని సృష్టించవచ్చు. నెలవారీ ప్రీమియం రూ.1,358,.దీనిని మీరు వార్షిక, అర్ధ-వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ ప్రాతిపదికన జమ చేయవచ్చు. మీరు ఈ పాలసీలో బోనస్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు. కానీ దీని కోసం కనీసం 15 సంవత్సరాలు పాలసీని కొనసాగించడం అవసరం.

**ఎల్ఐసి జీవన్ ఆజాద్ పాలసీ:**

ఎల్ఐసీ జీవన్ ఆజాద్ పాలసీ అనేది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, వ్యక్తిగత పథకం. ఇది ప్రారంభించినప్పటి నుండి ప్రజాదరణ పొందుతోంది. ఈ పథకంలో పెట్టుబడి కాలం 15 నుండి 20 సంవత్సరాలు. కనీస బీమా మొత్తం రూ. 2 లక్షలు. అలాగే గరిష్టంగా రూ. 5 లక్షలు. పాలసీ మెచ్యూరిటీ తర్వాత, బీమా కంపెనీ స్థిర మొత్తాన్ని ఏకమొత్తంగా చెల్లిస్తుంది. 90 రోజుల నుండి 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు ఈ పథకం ప్రయోజనాలను పొందవచ్చు. అంటే పాలసీని పిల్లల పేరుతో కూడా కొనుగోలు చేయవచ్చు.

**ఎల్ఐసీ జీవన్ ఉమాంగ్ పాలసీ:**

జీవన్ ఉమాంగ్ పాలసీ అనేది నాన్-లింక్డ్, పార్టిసిపేటింగ్, హెూల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ఇది రక్షణతో పాటు రెగ్యులర్ ఆదాయం ప్రయోజనాన్ని అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి పూర్తయిన తర్వాత, పాలసీదారుడు ప్రతి సంవత్సరం హామీ ఇచ్చిన మొత్తంలో 8% పొందుతారు. పాలసీ మెచ్యూరిటీ సమయంలో లేదా పాలసీదారుడి మరణం వద్ద ఏకమొత్తం మొత్తం ఇవ్వబడుతుంది. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది అవసరమైన సమయాల్లో ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ పాలసీ 100 సంవత్సరాల వరకు కవరేజీని అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి 15, 20, 25 లేదా 30 సంవత్సరాలు కావచ్చు. కనీస బీమా మొత్తం రూ. 2 లక్షలు. ఈ ప్లాన్ 3 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయస్సు గల వారికి అందుబాటులో ఉంటుంది. అయితే ఈ పాలసీలన్ని వయస్సును బట్టి ప్రీమియం ఉంటుందని గుర్తించుకోండి.

# అత్యంత చౌకైన 7-సీట్ల ఎలక్ట్రిక్ కారు..

**490 కి.మీ రేంజ్, ఫీచర్స్ మాత్రం అదుర్స్!**



భారతదేశంలో రకరకాల ఎలక్ట్రిక్ కార్లు విడుదల అవుతున్నాయి. తక్కువ సమయంలోనే ఫుల్ ఛార్జింగ్‌తో అధిక మైలేజీ ఇచ్చే కార్లు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పుడు కీయా నుంచి అద్భుతమైన ఈవీ విడుదలైంది. ఇప్పుడు కియా ఇండియా అధికారిక వెబ్‌సైట్, డీలర్‌షిప్‌ల ద్వారా రూ. 25,000 ప్రారంభ మొత్తాన్ని చెల్లించి బుకింగ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది. కియా ఇండియా తన మొట్టమొదటి మేడ్-ఇన్-ఇండియా 7-సీట్ల ఎలక్ట్రిక్ కారు కారెన్స్ క్లావిస్ బుకింగ్‌లను ప్రారంభించింది. రూ. 17.99 లక్షల నుండి రూ. 24.49 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ధర కలిగిన కారెన్స్ క్లావిస్ భారతదేశంలో అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు. ఇప్పుడు కియా ఇండియా అధికారిక వెబ్‌సైట్, డీలర్‌షిప్‌ల ద్వారా రూ. 25,000


ప్రారంభ మొత్తాన్ని చెల్లించి బుకింగ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది. కియా ఇండియా తన మొట్టమొదటి మేడ్-ఇన్-ఇండియా 7-సీట్ల ఎలక్ట్రిక్ కారు కారెన్స్ క్లావిస్ బుకింగ్‌లను ప్రారంభించింది. రూ. 17.99 లక్షల నుండి రూ. 24.49 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ధర కలిగిన కారెన్స్ క్లావిస్ భారతదేశంలో అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు. ఇప్పుడు కియా ఇండియా అధికారిక వెబ్‌సైట్, డీలర్‌షిప్‌ల ద్వారా రూ. 25,000 ప్రారంభ మొత్తాన్ని చెల్లించి బుకింగ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది.

వేరియంట్ వారీగా ధరలు: కారెన్స్ క్లావిస్ నాలుగు వేరియంట్లలో వస్తుంది. (ఎక్స్‌టెండెడ్ రేంజ్), (ఎక్స్‌టెండెడ్ రేంజ్). వీటి ధరలు వరుసగా రూ. 17.99 లక్షలు, రూ. 20.49 లక్షలు, రూ. 22.49 లక్షలు, రూ. 24.49 లక్షలు. బ్యాటరీ,రేంజ్: ఇది రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్‌లతో వస్తుంది. సర్టిఫైడ్ రేంజ్ వరుసగా ఛార్జర్‌ని ఉపయోగించి 10 నుండి 80 వరకు ఛార్జ్ చేయడానికి కేవలం 39 నిమిషాలు పడుతుంది. పనితీరు: పెద్ద 51.4 బ్యాటరీ ప్యాక్ మోడల్ 171 అవుట్‌పుట్‌ను అందించే ఫ్రంట్-యాక్సిల్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటారుతో వస్తుంది. ఇది 8.4 సెకన్లలో 0 నుండి 100 వేగాన్ని అందుకుంటుంది.

కియా కారెన్స్ క్లావిస్ ముఖ్య లక్షణాలు: డ్యూయల్ 12.3-అంగుళాల స్క్రీన్లు, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, పనోరమిక్ సన్‌రూఫ్, 8-స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్, మరిన్ని ముఖ్యమైన లక్షణాలు.

Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# ఆగస్ట్ 1 నుంచి యూపీఐ చెల్లింపుల్లో కీలక మార్పులు..




డిజిటల్ చెల్లింపుల కోసం కొత్త నియమాలు అమలు చేయబోతున్నారు. మీరు లేదా వంటి మొబైల్ యాప్‌ల ద్వారా రోజువారీ చెల్లింపులు చేస్తుంటే ఈ వార్త మీకు చాలా ముఖ్యం. ఆగస్టు 1, 2025 నుండి, యూపీఐ వ్యవస్థలో కొన్ని కొత్త మార్పులు అమలు కానున్నాయి. ఇవి మీ లావాదేవీ అలవాట్లను నేరుగా ప్రభావితం చేస్తాయి.

కొత్త నిబంధనల వెనుక కారణం ఏమిటి?

(నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) 2025 ఏప్రిల్, మే నెలల్లో ప్లాట్‌ఫామ్‌పై చాలా లోడ్ కనిపించిందని తెలిపింది. దీనికి అతిపెద్ద కారణం ఏమిటంటే, ప్రజలు బ్యాలెన్స్‌ను మళ్లీ మళ్లీ తనిఖీ చేస్తూ ఉండటం లేదా ఒకే లావాదేవీ స్థితిని మళ్లీ మళ్లీ రిఫ్రెష్ చేస్తూ ఉండటం. దీని వల్ల సర్వర్‌పై ఒత్తిడి పెరిగింది మరియు లావాదేవీ చాలాసార్లు ఆలస్యం అయింది లేదా విఫలమైంది. ఈ కారణంగా, సిస్టమ్ మెరుగ్గా మరియు వేగంగా ఉండేలా ఇప్పుడు కొత్త నియమాలను తీసుకువస్తున్నారు.

**ఎలాంటి మార్పులు జరుగుతాయి?**

మీరు ఒక రోజులో గరిష్టంగా 50 సార్లు బ్యాలెన్స్ తనిఖీ చేయవచ్చు. మీ మొబైల్ నంబర్‌కు లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా వివరాలను మీరు రోజుకు 25 సార్ల కంటే ఎక్కువ తనిఖీ చేయలేరు. ఒకే లావాదేవీ స్థితిని 3 సార్లు మాత్రమే తనిఖీ చేయవచ్చు. అది కూడా ప్రతిసారీ కనీసం 90 సెకన్ల వ్యవధిలో. నెట్‌ఫ్లిక్స్, %జువీ×%, విద్యుత్ బిల్లు వంటి ఆటో డెబిట్ చెల్లింపులు ఇప్పుడు షెడ్యూల్ చేసిన సమయంలో మాత్రమే ప్రాసెస్ అవుతాయి.

ఆటో చెల్లింపులు కూడా ప్రభావితం:

ఆటో పేమెంట్ ద్వారా కస్టమర్ల నుండి చెల్లింపులను స్వీకరించే వ్యాపారులు లేదా కంపెనీలు ఇప్పుడు %చీూజ×% నిర్ణయించిన సమయ స్లాట్‌ల ప్రకారం చెల్లింపులను స్వీకరించాల్సి ఉంటుంది. ఇది చెల్లింపు వ్యవస్థను మరింత వ్యవస్థీకృతం చేస్తుంది. అయితే సాధారణ వినియోగదారులు దీని కారణంగా ఎటువంటి పెద్ద సమస్యను ఎదుర్కోరు. నేడు యూపీఐ కేవలం ఒక యాప్ కాదు, ప్రతి వీధి, ప్రాంతం, టీ దుకాణానికి చేరుకుంది. యూపీఐ నెట్‌వర్క్‌ను మరింత సురక్షితంగా, నమ్మదగినదిగా చేయడానికి ఈ చర్య తీసుకుంటోంది.

# స్థానిక ఎన్నికల్లో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి..

**- జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 26, (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ , జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ తో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న గ్రామ పంచాయతీ, యం పి టి సి,జెడ్ పి టి సి , మున్సిపల్, కార్పోరేషన్, వార్డు కౌన్సిలర్ ఎన్నికలలో మాలలకు రాజకీయ పార్టీలు సమచిత స్థానం ఇచ్చి తగు ప్రాదాన్యత ఇవ్వాలి అని కోరడం జరిగినది మాలలు రాజకీయ శక్తిగా ఎదగాలి అని పలు రాజకీయ పార్టీలలో ఉన్న మాలలకు ఆయా రాజకీయ పార్టీలు బి ఫామ్ లో ఇవ్వాలని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానం వలన మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కనీసం రాబోయే స్థానిక సంస్థలలో అయినా రోస్టర్ విధానంతో సంబంధం లేకుండా అన్ని రంగాల్లో ముందుండే మాలలకు దళిత బహుజన గిరిజన బిడ్డల కోసం పోరాడే శక్తివంతమైన మాల సోదరులకు అవకాశం కల్పించాలని కోరారు. రానున్న రోజుల్లో దళిత బహుజనుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు పనిచేస్తుందని స్థానిక సంస్థల్లో వారి గెలుపుకు మాల మహానాడు గా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ పట్టణ అధ్యక్షులు గార అనిల్ సీనియర్ నాయకులు గంపల ప్రవీణ్ నీరుడి మహేష్ చిట్టిమల్ల శివ మగ్గిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ..

**- గిరిజన జర్నలిస్టుల ఐక్యత అభినందనీయం**

**- డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిఎంహెచ్ఓ రవి రాథోడ్, సివిల్ సప్లై డిఎం కృష్ణ వేణి**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 26 (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ పట్టణ కేంద్రం లో ఆగస్టు 08న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, సివిల్ సప్లై డిఎం కృష్ణ వేణి లు మహాసభ ల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం సమాజం పట్ల మరింత విశ్వాసం పెంచాలని అన్నారు.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తేజవత్ రవి నాయక్, మహాసభ ఆహ్వాన సంఘం కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు , గుగులోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ నరసింహ నాయక్, జిల్లా నాయకులు మహేందర్ నాయక్, భూక్య మోహన్,తేజవత్ శ్రీనివాస్ నాయక్,బోడ శ్రీనివాస్ నాయక్, బోడ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో నిబంధనలను సరళీకరణ చేయండి..

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 26 (ది క్రైమ్ న్యూస్):-** ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో సంక్లిష్టమైన నిబంధనలతో పేదలు ఇబ్బందుల గురవుతున్నారని వెంటనే నిబంధనలు సరలీకరించి పేదలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ గారిని, సిపిఐ నాయకత్వం కలిసి ఇటీవల కురవి లో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలకు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించిన రామచంద్రనాయక్ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను, బ్యాగును అందజేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లలో కఠిన తరమైన నిబంధనలతో ఇబ్బందులకు గురవుతున్న లబ్ధిదారుల గురించి వినతి పత్రాన్ని అందజేసి రెండవ విడతలో నిబంధనలను సరళీకరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎక్కువ మందికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, కురవి టౌన్ కార్యదర్శి, తురక రమేష్, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

**భూపాలపల్లి, జూలై - 26:(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సెప్టెంబర్ 22. 2025 నుండి జరగబోయే పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు రాయుటకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా తేదీ 05. 08. 2025 వరకు, రూ.25 అపరాధ రుసుముతో తేదీ 10. 08. 2025 వరకు, రూ.50 అపరాధ రుసుముతో తేదీ 15. 08. 2025 వరకు తాత్కల్ ఫీజ్ తో తేదీ 18. 08.2025 వరకు, పరీక్షలు రాయబోయే విద్యార్థిని విద్యార్థులు సంబంధిత స్టడీ సెంటర్ ప్రధానోపాధ్యాయులకు చెల్లించ వలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. అలాగే అభ్యర్థులు గతంలో పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత పొందని లేదా గత సంవత్సరాలలో నమోదు అయిన అవకాశం పొందక పరీక్షలు వ్రాయలేకపోయినా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.

# అదనపు కలెక్టర్ అకస్మిక తనిఖీలు...





**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జూలై 26 (ది క్రైమ్ న్యూస్):-** హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ల పై సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా హెల్త్ ప్రొఫైల్ మైంటైన్ చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆయన ఆదేశించారు. కేజీబీవీ, తెలంగాణ మోడల్ స్కూల్లలో తరగతి గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న డిజిటల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరుగుతున్న క్లాసులను స్వయంగా పరిశీలించారు, విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్యం న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక చర్యలు కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని, సూచించారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తదితర ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, ఆరోగ్య, మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని సూచించారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన పరిశుభ్రత పాటిస్తూ ఆహారం సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని మానసిక వికాసం కోసం పోటీ పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంబంధిత విద్యా సంస్థల సిబ్బంది ఉన్నారు.





# స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్...

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 26(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ పట్టణ శివారులో గల నూతనంగా స్థాపించబడిన స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో జూలై 26 రోజున భారతదేశ వ్యాప్తంగా ప్రతి భారతీయుడు సగర్వంగా జరుపుకునే కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని 1999 సంవత్సరంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో ప్రాణాలర్పించిన వీర జవాన్లను, వారీ త్యాగాలను స్మరిస్తూ కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసరి మధు మాట్లాడుతూ దేశం కోసం నిరంతరం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే ప్రతి జవాన్ కు మరియు కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించి నటువంటి వీర జవాన్ లందరికీ పిల్లల సమక్షంలో వారికి కొవ్వొత్తులతో, జాతీయ జెండాలతో నివాళులర్పించడ0 ద్వారా ప్రతి భారతీయ పౌరుడు తమ తమ దేశభక్తిని ప్రకటించుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని ఆయన తెలిపారు. అనంతరం కార్గిల్ ప్రాంతంలో జరిగిన యుద్ధం గురించి వివరించి, జవాన్ల త్యాగాలను స్మరించుకున్నారు. అదేవిధంగా జవాన్ యొక్క వీరత్వాన్ని ధీరత్వాన్ని, చూపించే త్యాగాన్ని ప్రతి ఒక్కరం నిబద్ధతతో అర్థం చేసుకొని పౌర సమాజం వారి కుటుంబాలకి ఆసరాగా ఉండాలని, వారి త్యాగాలు స్ఫూర్తి దాయకమని, ప్రతి ఒక్క ఇంటి నుండి ఒక జవాన్ దేశానికి సేవ చేయాలని, విద్యార్థి దశ నుంచి ఆ దిశలో ప్రతి ఒక్క విద్యార్థి ప్రయాణం చేయాలని అభిలాషించారు. జవాన్ల వేషధారణలతో వచ్చిన విద్యార్థులను ప్రశంసిస్తూ బాల్యం నుంచి ప్రతి ఒక్కరూ దేశ సేవ కోసం పరితపించాలని, ఆ రకమైన ప్రణాళికలు ఇప్పటినుంచి మొదలవ్వాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ . చంద్రమౌళి గారు మాట్లాడుతూ స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ ద్వారా నాలుగు గోడల మధ్య విద్య మాత్రమే కాకుండా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడే విధంగా తమ ఉపాధ్యాయుల కృషి ఉంటుందని, అందుకే ఇటువంటి కార్యక్రమాల ద్వారా దేశభక్తిని విద్యార్థి మనసులో పునాది వేస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థిని సమాజానికి ఉపయోగపడే ఒక మంచి వ్యక్తిగా తయారు చేయడమే తమ పాఠశాల లక్ష్యమని అందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## పెన్షన్ల పంపిణీ పై శిక్షణ తరగతులు నిర్వహించారు..





**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జూలై 26 (ది క్రైమ్ న్యూస్):** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి లు, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సంబంధిత విభాగం వారికి శనివారం పెన్షన్ పంపిణీ విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రభుత్వం కల్పించే వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర వారు చేయూత పథకం ద్వారా పెన్షన్ పొందడం జరుగుతుంది, ప్రస్తుతం కొంతమందికి వేలిముద్రలు ద్వారా సాంకేతిక సమస్యలు ఏర్పడడం జరిగింది, అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఫేస్ రీడింగ్ ద్వారా పెన్షన్ పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనకు ప్రణాళికలు సిద్ధం చేసుకోండి

**- ఏరియా జీఎం బండి వెంకటయ్య**


**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** నిర్దేశిత లక్ష్యాల సాదనకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలంటూ, సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య ఓసీపీ.3 ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. శనివారం ప్రాజెక్ట్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రాజెక్టులో కొనసాగుతున్న ఉత్పత్తి, ఉత్పాదకతల సాధనలో మూలమైన భారీ యంత్రాల విడి బాగాల సమకూర్పు, వాటి పని తీరు, పని స్థలాల అనుకూలత, భద్రతతో కూడిన పనులు, ప్రస్తుత కాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడుతున్న అంతరాయం, వాటిల్లుతున్న నష్టాల నివారణ కొరకు చేపడుతున్న, చేపట్టనున్న చర్యలు, జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం జీఎం వెంకటయ్య మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాంఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సిద్ధం కావాలని, అన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతలను అధిగమించాలన్నారు. వర్షాలు ఎక్కువగా పడుతున్న క్రమంలో క్వారీలోని హాలేజి రోడ్ల పై వర్షపు నీరు నిలువకుండా, వర్షాల కారణంగా ఉత్పత్తి సాధనకు, రవాణా పనులకు అంతరాయం ఏర్పడకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇంకా ఈ సమీక్షా సమావేశంలో ఏరియా అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్, ప్రాజెక్ట్ మేనేజర్ భరత్ కుమార్, ప్రాజెక్ట్ సంక్షేమ అధికారి అజీజ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంపై అధికారుల నిర్లక్ష్యం

◆ తక్షణమే పనులను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 2018లోనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2025లో అనుమతి ఇచ్చిన ప్రాజెక్టు ఇంకా ప్రారంభ దశలోనే ఉండటంపై ఆయన జిల్లా కలెక్టర్ కు తీవ్ర స్వరంతో లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం లోని వేలాది మంది కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రమే అందుబాటులో ఉండటంతో కార్మికులు పెద్ద రోగాల బారిన పడితే హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రజా ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన ఈ ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యం పరిపాలనా సమన్వయం లోపానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ప్రాజెక్టు పనులను తక్షణమే ప్రారంభించేలా ఈఎస్ఐ, రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సైట్ ఏర్పాటు, నీరు, విద్యుత్ వంటి ప్రాథమిక


The District Collector
Peddapalli District
Government of Telangana
Subject: Immediate Intervention Required for Ramagundam ESIC Hospital Project.
Yours sincerely,
Vamsi Krishna Gaddam
MP, Peddapalli Constituency
33, Ferozeshah Road, New Delhi - 110001

సదుపాయాలతో పాటు ఇతర అనుమతులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టు ఆలస్యానికి గల కారణాలను తెలుసుకునేందుకు అన్ని సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, పనుల పూర్తికి నిర్దిష్ట గడువులు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని మండిపడిన ఎంపీ వంశీకృష్ణ ఈ ప్రాజెక్టును



ఇకపై ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయబోమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పనులు ప్రారంభించకపోతే తాను స్వయంగా రంగంలోకి దిగి ఆందోళన చేస్తానని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు తన పోరాటం ఆగదని ఆయన తేల్చిచెప్పారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు.

# 'దుద్దిళ్ల ' కుటుంబానికి రుణపడి ఉంటా...

◆ కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు

**రామగిరి, జూలై 26(ది క్రైమ్ న్యూస్):** దుద్దిళ్ళ కుటుంబానికి రుణపడి ఉంటా అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన వైనాల రాజు, కమిటీ డైరెక్టర్లు రోజున కమాన్ పూర్ మండల కేంద్రంలోని దివంగత శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకు పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు లకు కృతజ్ఞతలు అని అన్నారు. తాను ఎఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతులకు ఇబ్బందు లేకుండా చూస్తానని అలాగే సకాలంలో రైతుల యొక్క ధాన్యం కొనుగోలులో అయ్యేలా చూస్తానని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అండతో రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. డైరెక్టర్ల తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్క భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని అలాగే నూతన గిడ్డంగి ఏర్పడేలా మంత్రితో మాట్లాడడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కమానపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు ఇనగంటి భాస్కరరావు, ముస్కుల నరేందర్ రెడ్డి, సురభి జగన్ మోహన్ రావు, పుల్లెల సతీష్ ,సిద్ధం మురళి, గుగులోతు ప్రవీణ్ నాయక్, బుచ్చారావు, గుండా భాస్కర్, గుమ్మడి వెంకన్న, ఆ రెల్లి శ్రీనివాస్, తోపాటు భద్రపు శంకర్ చొప్పరి శేఖర్, అనవేనసది, మాతంగి సది, గండేపల్లి రవి, బొజ్జ సతీష్, లలు గుండేటి రమేష్ , కామెర నరేష్, తదితరులు ఉన్నారు.





# ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ పోరాటాల ఫలితంగానే జిల్లా సంక్షేమ అధికారి వసతి గృహాల తనిఖీలు

◆ విద్యార్థుల ఆరోగ్యం వార్డెన్‌ల బాధ్యతగా భావించాలి ◆ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేంతవరకు విద్యార్థి, యువజన సంఘాలుగా పోరాటాలు చేస్తూనే ఉంటాం

**రామగిరి, జూలై -26(ది క్రైమ్ న్యూస్):-** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ కేంద్రంలోని ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలోని విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పెట్టడం లేదని పేర్కొంటూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు హాస్టల్ విద్యార్థులను కలుపుకొని రోడ్డు ఎక్కి నిరసన తెలిపిన నేపథ్యంలో స్పందించిన జిల్లా సంక్షేమ అధికారి ఈరోజు మంథనిలోని ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహంతో పాటు పలు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందిస్తూ సౌకర్యాలను కల్పించాలని వార్డెన్ లకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా సంక్షేమ అధికారి మంథనిలోని పలు వసతి గృహాలను జిల్లా సంక్షేమ అధికారి సందర్శించడం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పోరాట ఫలితమే అని తెలియజేసుకుంటూ జిల్లా సంక్షేమ అధికారి సందర్శనలో కూడా కొందరు హాస్టల్ వార్డెన్ లు అందుబాటులో లేరని జిల్లా సంక్షేమ అధికారి వస్తున్న తరుణంలో



హుటాహుటిన హాస్టల్ కు వచ్చి అన్ని బాగానే ఉన్నాయి అని సమాధానం చెప్పుకున్నరని అధికారులు వచ్చినప్పుడే కాకుండా విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సరైన సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటూ మంథని లోని వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించి సరైన సౌకర్యాలు కల్పించేంతవరకు హాస్టల్ విద్యార్థుల పక్షాన విద్యార్థి యువజన సంఘాలు ఉంటాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

## జీవిత బీమాతో కుటుంబాలకు ధీమా..



**రామగిరి,జూలై 26(ది క్రైమ్ న్యూస్):-** జీవిత బీమా తో కుటుంబాలకు ధీమా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం గంగుల సతీష్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన పులిపాక ముండయ్య కుటుంబానికి నాలుగు లక్షల ముప్పై ఐదు వందల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కంపెనీలో ముప్పై వేల రూపాయల ప్రీమియం కట్టి పాలసీ మొండయ్య తీసుకున్నాడు. రెండు సంవత్సరాల అనంతరం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో నామిని అయినటువంటి అమృతకు భీమా చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నేటి కాలాన ప్రతి మనిషికి భీమా అవసరమని పేర్కొన్నారు. అనుకోకుండా జరగరానివి జరుగుతున్నాయని దీనికిగాను వారి కుటుంబానికి భీమ చేదోడుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం రవీందర్, ఆర్ఎం వెంకటరాజ్యం మేనేజర్లు వై మహేష్ , మల్లెత్తుల శ్రీనివాస్ యూనిట్ మేనేజర్ డివో జనార్ధన్ (జాన్) లు గంగుల కుమార్, అనురాగాని శ్రీనివాస్ ,నాగరాజు ,గుమ్మడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా భగ్గుమన్న హుజూరాబాద్ కాంగ్రెస్..

- 5 మండలాల పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదులు
- కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ప్రణవ్ ఆదేశాల మేరకు కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు..

**హుజురాబాద్ జిల్లా 26 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు హుజురాబాద్ లో దుమారాన్ని రేపాయి. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అదేశాలతో నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల్లోని ప్రధాన చౌరస్తాలలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గాడిదపై కౌశిక్ రెడ్డి చిత్రపటాన్ని ఉంచి ఊరేగించారు. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అంటూ నిరసన తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లలో కౌశిక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ ఓనమాలు నేర్పిన కాంగ్రెస్ పట్ల కౌశిక్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని తక్షణమే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి ఇప్పుడు అదే మహిళలను ఫోన్ టాపింగ్ పేరిట మరో రాజకీయం చేస్తున్నాడని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పకపోతే హుజూరాబాద్ నియోజకవర్గంలో తిరగనియ్యమని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా అధ్యక్షురాల్లు, బ్లాక్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్.యూ.ఐ.నాయకులు, బీసీ, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్తారంలో 15వ విడత సామాజిక తనిఖీ





ముత్తారం.జులై.26.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి 31 వరకు 14 గ్రామ పంచాయతీలలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై పది రోజులుగా తనిఖీలు నిర్వహించారు. ఈ పనులపై రూ.7.52 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించాయి. గ్రామాల్లో జరిగిన పనులపై సమీక్ష నిర్వహించి కొన్ని నిబంధనలు పాటించడం లేదని గుర్తించిన కమిటీలు మొత్తం రూ.13,732లు అవకతవకలు జరిగినట్లు నిర్ధారించారు. వాటిని వెంటనే రికవరీ చేయాలని నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఏపీడి సత్యనారాయణ, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి కొమురయ్య, శరత్ కుమార్, ఏపీవోలు, సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించనున్న తండ్రి కొడుకులు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలానికి చెందిన తండ్రి కొడుకులు అధిరోహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 9వ తరగతి చదువుతున్న వివేకానంద రెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి జూలై 28 న యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రస్ పర్వతారోహణకై బయల్దేరుతారని, దాదాపు 10 రోజుల పాటు జరిగే ఈ ప్రయాణంలో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై సే నో టు డ్రగ్స్, అనే పెద్దపల్లి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ రాష్ట్ర లోగో కలిగిన త్రివర్ణ పతాకం కలిగిన బ్యానర్ ని ప్రదర్శిస్తారని తెలిపారు. విద్యార్థి వివాకానంద రెడ్డి తన తండ్రి లెంకల మహిపాల్ రెడ్డి ఇంటర్నేషనల్ మౌంట్ నియర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, మాజీ సైనికుడు అయినటువంటి వాళ్ల నాన్నగారి దగ్గరే శిక్షణ తీసుకోవడం జరిగింది, తన తండ్రి ఆధ్వర్యంలోనే పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించి పెద్దపెల్లి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## జెఎన్టియూ అధ్యాపకులకు బోధన నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు శిక్షణ

- ఎడ్యునెట్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ముగింపు






**రామగిరి, జూలై 26(ది క్రైమ్ న్యూస్):-** మంథని జెఎన్టియూ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల నైపుణ్యత పెంచడానికై ఎడ్యునెట్ తో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ఐదు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పద్దెనిమ్మిది మంది అధ్యాపకులకు ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ సర్టిఫికెట్లు అందజేశారు. ఎడ్యునెట్ కు చెందిన సాంకేతిక నిపుణులు పద్దెనిమ్మిది మంది అధ్యాపకులకు సాంకేతిక, బోధన నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బోధన అనేది ఒక నిరంరత అధ్యయన ప్రక్రియ అని, అధ్యాపకులు కొత్తగా ఎదుగుతున్న సాంకేతికతలను నిత్యం మెరుగుపర్చుకునేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఫ్యాకల్టీ నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు చెప్పాలని సూచించారు. ఎడ్యునెట్ కు చెందిన శిక్షకులు సుమిత్, పవన్ లు పూర్తి స్థాయి ఫిజికల్ మోడ్ లో వివరించారు. ఎడ్యునెట్ క్రింద ఎంపికైన నాలుబై మంది విద్యార్థులకు శిక్షణ పొందిన అధ్యాపకులు సమగ్రంగా శిక్షణ ఇవ్వనున్నారు.. పరిశ్రమలో ప్రస్తుతం ఉన్న డిమాండ్ సబ్జెక్టులు వీరు నేర్పింస్తారు. అలాగే ఉద్యోగాలు, ఇంటెర్న్ షిప్ కు దరఖాస్తు చేసుకునేందుకు ఎడ్యునెట్ చేసుకున్న ఒప్పందం ప్రకారం విద్యార్థులకు సహయ సహకారాలు అందిస్తుంది. ఈ కార్యక్రమంలో కార్యక్రమ ఇంచార్జి డాక్టర్ తిరుపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సిడిఎంఏ కార్యాలయం ముందు మున్సిపాలిటీ కార్మికుల ధర్నా...




**జమ్మికుంట జూలై 26 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పిలుపుమేరకు తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల కార్మికులు హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ కార్మిక సంఘం (సిఐటియు)అధ్యక్షులు దొడ్డే.సంజీవ్ ఆధ్వర్యంలో కార్మికులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికులకు వారి పనికి తగ్గట్టుగా వేతనం ఇవ్వాలని వేతనం 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రతిరోజు దుర్గంధంతో పోరాడుతూ, తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా మున్సిపల్ ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తున్నారని, పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యాలు బాగుంటాయని చెప్పే ప్రభుత్వాలు పరిసరాలు శుభ్రం చేసే కార్మికుల వేతనాలు పెంచడంలో మాత్రం నిర్లక్ష్యంగా వివరిస్తున్నారని అన్నారు.మున్సిపాలిటీలో పని చేస్తున్న ప్రతి కార్మికుడికి పనికి తగ్గ వేతనం 26 వేలకు పెంచాలని వారు కోరారు. ఇందులో జమ్మికుంట మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు దొడ్డే సంజీవ్, కోశాధికారి దూడపాక నరేందర్, వైస్ ప్రెసిడెంట్ కొమల్ల రవి, కార్మికులు తిరుపతి, మొగిలి ,సంపత్, పద్మ, సరోజన, భాగ్యలక్ష్మి, అనంత, నరేష్, మహేష్, రఘుపతి, సుమన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ద్వారా జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహిళా సంఘాల ద్వారా జామ్ తయారీ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తాటి ముంజలతో జామ్ తయారీ సెంటర్ మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.జిల్లాలో ఎన్ని ఈత, తాటి చెట్లు ఉన్నాయి, దిగుబడి ఎంత అవుతుంది, జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు వల్ల గీత కార్మికులకు ఎటువంటి లాభం కల్గుతుందో స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 100 లీటర్ల తయారీ సెంటర్ లను 6 నెలల పాటు నడపాలని అన్నారు.ఈత చెట్లు అధికంగా ఉన్న ప్రాంతంలో సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి , ఎల్.డి.ఎం. వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా సంక్షేమ అధికారి వినోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ





**రామగిరి,జూలై 26(ది క్రైమ్ న్యూస్):-** పెద్దపల్లి జిల్లాలోని హాస్టల్ వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని ఇక నుండి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి వినోద్ కుమార్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని బాలుర కళాశాల హాస్టల్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, బాలికల హాస్టల్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల బాలుర కళాశాల హాస్టల్లో సమస్యలు ఉత్పన్నమైన సందర్భంగా సూచించిన సలహాలను పాటిస్తున్నారా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డెన్లు సాదుల రమేష్, ప్రవీణ్, రమ్య విద్యార్థులకు అందుబాటులో స్థానికంగా నివాసం ఉంటూ విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఇకనుండి వారానికి రెండుసార్లు ఉన్నతాధికారులు హాస్టల్ ను తనిఖీ చేస్తారని వార్డెన్లు అందుబాటులో ఉంటూ విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పరిష్కరించలేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం

- పెండింగ్ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు డిస్పోజ్ చేసే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు రద్దు
- రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ చాలా నెమ్మదిగా ఉందని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కూడా వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించేందుకు సిద్దంగా పెట్టుకోవాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తుదారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 15 రోజులు రెవెన్యూ శాఖ అధికారులు చాలా కీలకంగా



పరిగణించాలని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

**జమ్మికుంట జూలై 26 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ కు ఫిర్యాదు చేశారు. అలాగే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని కోటి, సుంకరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల ఫోన్ ట్రాప్ చేస్తున్నాడని క్యాబినెట్ మీటింగ్ జరగకుండా ఢిల్లీలో పంచాయతీ జరుగుతుందని ఆధారాలు లేని ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంత్రులను కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నాడని తన ఆరోపణలు ఎంత మాత్రం నిజం లేదు కౌశిక్ రెడ్డి పేపర్లలో టీవీలలో హైలెట్ కావడం కోసమే ఇలాంటి పదాలను వాడుతున్నాడని తెలంగాణ రాష్ట్రంలో 119 మంది శాసనసభ్యులు ఉన్న ఈ రాష్ట్రంలో పాడి కౌశిక్ రెడ్డి ఒక్కడే ఎంత చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు 118 మంది శాసనసభ్యులందరు ఎంతో హుందాగా ఉంటున్నారు. కేవలం కౌశిక్ రెడ్డి ఒక్కడే ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకుండా కేవలం కేసీఆర్ కుటుంబానికి బానిసగా బతుకుతున్నాడని ఈ ప్రాంతంలో ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి వోడితల ప్రణవ్ బాబు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలు పట్టించుకుంటూ ఇన్చార్జి మంత్రి కోటాలో వచ్చే నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుంటే గెలిసిన ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని మరిచిపోయి కేవలం ఆర్భాటాలకు ప్రెస్సులు ఐలెట్ కావడం కోసం పేపర్లో రావడం కోసం పాకులాడుతున్నాడు ముఖ్యమంత్రి పైన %ఉ% మంత్రుల పైన మా కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వాక్యాలు చేస్తే ఈ ప్రాంతంలో మేము తిరగనియ్యమని సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, పొన్నగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి,మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప శ్రీహరి,శ్రీపతి నరేష్ పిట్టల శ్వేత రమేష్, పొనగంటి సారంగం, కుతాడి రాజన్న, రవి కంటి రాజు తదితరులు పాల్గొన్నారు.







# సింగరేణిలో సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై శిక్షణ తరగతులు

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రీజియన్ సేఫ్టీ యాజమాన్యం రీజియన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్లకు, ఎంవి డ్రైవర్లకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అనే అంశంపై శనివారం శిక్షణా తరగతులను నిర్వహించింది. ఉదయం స్తానిక సింటార్స్ శిక్షణా కేంద్రంలో రీజియన్ సేఫ్టీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ పాల్గొని సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అంశంపై ఈపి ఆపరేటర్లకు, ఎంవి డ్రైవర్లకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఇటీవలే సింగరేణి యాజమాన్యం అంతర్గత రక్షణ విభాగం ఇంటర్నల్ సేఫ్టీ ఆర్గనైజేషన్ వారిచే సంస్థ లోని అన్ని రీజియన్లలో నిర్వహణ ప్రారంభించింది. ఇందులో ముఖ్యంగా ఉపరితల గనుల్లో, డిపార్ట్మెంట్లు స్టోర్స్, ఏరియా వర్క్ షాప్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల లో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్లకు, ఎం.వి డ్రైవర్లకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలు చేయుట పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు సిఓపి, ఎస్ఓపి లకు అమలు చేయడం లాంటి అంశాలపై యాజమాన్యం శిక్షణా తరగతులను చేపట్టింది. ఈ సందర్భంగా జీఎం లు మాట్లాడుతూ.. ఓసీపీ ల్లో ఆపరేటర్లు, డిపార్ట్మెంట్లలో డ్రైవర్ల భాగస్వామ్యం చాలా కీలకమైందని అనుభవంతో కూడిన జాగ్రత్తలు, ముందస్తు



చర్యలు తీసుకుని జీరో హర్మ్ అనే సింగరేణి సేఫ్టీ లక్ష్యాన్ని సాధించే దిశగా, పటిష్టమైన భద్రత ప్రమాణాలను పాటిస్తూ, ప్రమాదరహిత సింగరేణి గా గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణా కార్య క్రమంలో గుర్తింపు సంఘం నాయకుడు జిగురు రవీందర్, అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్, అధికారుల సంఘం ప్రతినిధి సంజీవ్, డీజీఎం నిమ్ హుస్సైనీ, డీజీఎం (ఐఎస్ఓ) ఎస్ఎంటిసి జీవి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి,జూలై 26(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండల కేంద్రం చెందిన ఉమ్మాళ్ళ ఓదెలు కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు బియ్యాన్ని సుందరం ఫౌండేషన్ ద్వారా మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో అందజేశారు. ఓదెలు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదిహేను వందల రూపాయలు నగదు తో పాటు బియ్యం బస్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, చంద్రశేఖర్ ,కుక్క వరప్రసాద్, నరికే మల్లేష్, కోరే బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు నిత్యవసర సరుకులు అందజేత

**రామగిరి,జూలై 26(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలోగల రాజాపూర్ పాఠశాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి గడ్డి సతీష్ కావ్య దంపతులు పెళ్లిరోజు సందర్భంగా మధ్యాహ్న భోజన నిత్యవసర సరుకులను విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి శనివారం అందజేశారు. అలాగే ఒకటో తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులకు ఆరు వేల రూపాయల విలువ చేసే హిందీ పుస్తకాలను అందజేయడం జరిగింది. తమ సొంత ఊరి పాఠశాలకు మానవత దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, ఉపాధ్యాయులు సమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అభివృద్ధికి ప్రభుత్వ సహకారాలు ఉంటాయి

- హకింపేటలో ఫుడ్ ఫెస్టివల్ స్టాల్సును ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- మహిళలు స్వయం ఉపాధితో ఐటీ కంపెనీల లాగా వేతనాలు రాబట్టాలి..





**శామీర్ పేట, జులై 26 (ది క్రైమ్ న్యూస్):** స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మొదట శామీర్ పేట గురుకుల మహిళ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, మున్సిపల్ కమిషనర్ జ్యోతి లుకు ఘన స్వాగతం పలికారు. శనివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధి హకింపేటలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ, పెప్మా సంయుక్తంగా నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ లో పిండివంటలు, అల్లికలు, చేతివృత్తుల కళాఖండాలు చాలా బాగున్నాయని మార్కెటింగ్ లో మెలకువలు నేర్చుకుంటే మహిళలు వ్యాపారం విస్తరించి అధిక లాభాలను పొందవచ్చని అన్నారు. దీని ద్వారా త్వరగా మరింత ధనవంతులుగా కావచ్చని ఆమె అన్నారు. మహిళా శక్తి గ్రూపులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని, మహిళలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ తూంకుంట మున్సిపాలిటీ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్తంగా ఫుడ్ ఫెస్టివలను నిర్వహించడం జరిగిందని, ఇందులో మొత్తం 32 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సహజ సిద్ధంగా తయారు చేయబడిన పిండివంటలు, చేతివృత్తుల అల్లికలు, ఇతర వస్తువులను ప్రదర్శనకు ఉంచామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వంద రోజుల ప్రణాళిక స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్, మున్సిపాలిటీ మేనేజర్ శ్రవణ్ కుమార్, డిఈ సునీత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కన్నేశ్వర్ రావు, జవాన్ మస్కూరి నరేష్, సిసి భానుచందర్, జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి. మున్సిపాలిటీ సిబ్బంది, గురుకుల మహిళ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# వాగులో చిక్కుకున్న కూలీలు... కాపాడిన యువకులు





**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** కాల్వ శ్రీరాంపూర్ మండలం జొన్నల మల్యాల సమీపంలోని నక్కల వాగులో కూలీలు చిక్కుకున్నారు. మల్యాల నుండి పోచంపల్లి వెళ్లే దారిలో నక్కల వాగు అవతలి ఒడ్డు వైపు ఉన్న రైతుల పొలాల్లో ఉదయం వరి నాట్ల కోసం పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామం నుండి 15 మంది కూలీలు రావడం జరిగింది. ఉదయం వర్షం అంతంతమాత్రంగా ఉండడంతో అవతలి వైపుకు దాటిన కూలీలందరూ పని ముగించుకుని తిరిగి వచ్చే క్రమంలో మధ్యాహ్నం కురిసిన కొండపోత వర్షానికి నక్కల వాగు ఉధృతం అయి అందులో చిక్కుబడిపోయారు. వెంటనే విషయం తెలుసుకున్న మల్యాల గ్రామానికి చెందిన కొందరు యువకులు తాళ్ల సహాయంతో కూలీల అందరిని క్షేమంగా బయటికి తీసుకొచ్చారు. వాగు దాటే క్రమంలో ఇద్దరు మహిళలు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. కూలీ కోసం వస్తే ప్రాణాల మీదికి వచ్చిందంటూ ఒడ్డుకు చేరుకున్న మహిళలు ఊపిరి పీల్చుకుని ఆవేదనతో చెప్పారు. మల్యాల గ్రామానికి చెందిన వేల్పుల సంపత్, రాపర్తి వేణు, రాపర్తి మల్లయ్య, శీలం సుధాకర్ రెడ్డి, శీలం ప్రభాకర్ రెడ్డి లెక్కల వేణుగోపాల్ రెడ్డి, వేల్పుల కల్పన, మూడెత్తుల సదయ్య, ఆకుల ప్రమీల, ఇందుర్తి సదయ్య, బొడ్డు రాజయ్య, గడ్డం రమేష్, పడాల కుమారస్వామి, మూడెత్తుల శంకరయ్య, ఇందుర్తి నాగరాజు లు ధైర్యంగా వాగులోకి దిగి తాల సహాయంతో వారందరినీ కాపాడారు. ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే నక్కల వాగుపై బ్రిడ్జిని నిర్మించి తమ కష్టాలను తీర్చాలని మల్యాల గ్రామస్తులు కోరుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎన్నిసార్లు విన్నవించినా కూడా ఎవరూ పట్టించుకోవడంలేదని.. నిత్యం వాగు దాటి వ్యవసాయ పనులు చూసుకోవడానికి అవతలి వైపుకు వెళ్లక తప్పని పరిస్థితులు ఉన్నాయని, ఏ క్షణంలో ఏమవుతుందో తెలియక ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో ఈ వాగులో మల్యాల గ్రామానికి చెందిన మామిడి కొమురయ్య ఎడ్ల బండితో సహా కొట్టుకుపోవడం జరిగిందని ఈ ప్రమాదంలో ఎడ్లు చనిపోవడం కూడా జరిగింది. అలాగే మీర్జంపేట గ్రామానికి సెక్రటరీగా పనిచేసిన ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా తన వాహనంతో సహా ఇదే వాగులో కొట్టుకొని పోయి చనిపోయాడు. ఇలా ఇంకెన్ని మరణాలు సంభవిస్తే మా బతుకులు బాగుపడుతాయి అంటూ గ్రామస్తులు ఆవేదనతో చెబుతున్నారు.

# ఆన్లైన్ తరగతులపై చొరవకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**ఇల్లంతకుంట, జూలై 26,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేటలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... ఆన్ లైన్ తరగతులతో సందేహాలను నివృత్తి చేసుకుని మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు భవిష్యత్తును నిర్దేశించుకోవాలన్నారు.ఆన్ లైన్ తరగతులతో ఉచిత శిక్షణపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరవ చూపిస్తున్నారని కొనియాడుతూ సెలవు రోజుల్లో ఆటలకే పరిమితం కాకుండా చదువుకు సమయం కేటాయిస్తూ కష్టపడి చదివే విద్యార్థులు భవిష్యత్తులో మంచి జీవితాన్ని గడపగలుగుతారని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ..... దేశంలోని నిపుణులైన ఉపాధ్యాయులతో అందే శిక్షణ,సాంకేతికతను నేడు జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని, రోజూ 2 గంటలు ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవాలని సూచించారు. 10,11,12 తరగతుల వాళ్ళు దీనిని సద్వినియోగం చేసుకుని కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి పాఠాలను పక్కాగా నేర్చుకోవాలని, ఏ ఇబ్బందులున్నా అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఆన్ లైన్ తరగతుల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆన్ లైన్ తరగతుల నిర్వహిస్తున్నారని తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలెక్టర్ కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఇల్లంతకుంట మండల కేంద్రంలో డి భాగ్యలక్ష్మి అనే మహిళకు దివ్యాంగుల ఆర్థిక పునరావాసం ద్వారా కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం 50వేల రుణం మంజూరు కాగా భాగ్యలక్ష్మికి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డిఈఓ వినోద్ కుమార్, డిడబ్ల్యూఓ లక్ష్మీరాజం, తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్,ఎంపీడీవో వై.శశికళ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి ఊట్కూరి వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఆకుల సత్యం, సురేందర్ రెడ్డి, బత్తిని నారాయణ తోపాటు కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి, ఎమ్మెల్యేకు నాయకుల కృతజ్ఞతలు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నియోజకవర్గం 20వ డివిజన్ న్యూ మారేడుపాకలో కొనసాగుతున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణపు పనులను శనివారం కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. అనంతరం పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండెటీ రాజేష్, డివిజన్ అధ్యక్షులు మల్లారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్పా పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీలేదని ఆరోపించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎన్నికల సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలను మంజూరికి కృషి చేసిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు పార్టీ, స్తానిక ప్రజల పక్షాన వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సైనికుల ధైర్యం, త్యాగం తరతరాలకు స్ఫూర్తి

## - కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి ,డాక్టర్ శరణ్య యాదవ్




**రామగిరి, జూలై 26(ది క్రైమ్ న్యూస్):-** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా యుద్ధంలో అమరులైన జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ 1999లో భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్తాన్ కు మన దేశ ఆర్మీ పరాక్రమాన్ని చూపించింది.ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుండి పాకిస్తాన్ మీద యుద్ధభేరి మోగించి శత్రు సేనలను తరిమికొట్టింది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. నేడు కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా యుద్ధంలో అమరవీరులైనా జవాన్లకు ఘనంగా నివాళులు అర్పిస్తూ, అమరవీరులు ఇచ్చిన ధైర్యం, దేశ ప్రజలకు ఇచ్చిన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంటుంది. మన మాతృభూమిని రక్షించుకోవడానికి మన సైనికులు తీవ్రమైన పరిస్థితుల్లో నిర్భయంగా పోరాడారు.ప్రతి సైనికుడికి మరియు వారి కుటుంబాలకు వారి త్యాగాలకు లయన్స్ క్లబ్ తరుపున వందనం చేస్తున్నాము.మన స్వేచ్ఛకు జవాన్లు చెల్లించిన మూల్యాన్ని మనం ఎప్పటికీ మరచిపోకూడదు.నేటి తరం పిల్లలలో దేశభక్తిని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎంపటి శేషి కుమార్,తాటి సంతోష్,గుండం జ్యోతి, అష్టకళ పల్లవి, వోడ్నాల రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ అనిల్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, జూలై 26,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరు చెందిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ప్రైమ్ 9 న్యూస్ చానెల్ రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ తండ్రి నర్సయ్య ఇటీవల మరణించడంతో పితృ వియోగానికి గురైన అనిల్‌ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం పరామర్శించారు. నర్సయ్య మృతికి కారణాలు తెలుసుకుని తీవ్ర సంతాపం ప్రకటిస్తూ ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్ గౌడ్, నాయకులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సిరిసిల్ల బాలయ్య, తదితరులు ఎమ్మెల్యే వెంట పరామర్శలో పాల్గొన్నారు.

# అప్పుల బాధ భరించలేక వ్యక్తి బలవన్మరణం

**మానకొండూర్, జూలై 26,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కలలో కరివేద సంపత్ రెడ్డి (49)అనే వ్యక్తి శుక్రవారం రాత్రి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సంపత్ రెడ్డికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉండగా నాలుగు నెలల క్రితం కూతురు వివాహానికి అప్పు చేశాడు. కాగా అప్పుల బాధ భరించలేక మనస్థాపానికి గురైన సంపత్ రెడ్డి శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు రమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బి.సంజీవ్ తెలిపారు.



# మ్యుటేషన్ విధానాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి

**కర్నూలు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆటో మ్యుటేషన్ (యజమాని పేరు ఆన్లైన్లోనే మారడం) విధానాన్ని సచివాలయాల అడ్మిన్లు జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మ్యుటేషన్ విధానంపై అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ సేవల్లో పారదర్శకత పెంచేందుకు వీలుగా ఆగస్టు 1 నుండి ఆటో మ్యుటేషన్ ప్రక్రియను సరికొత్త విధానంలో అమలులోకి తీసుకొస్తుందన్నారు. ఇందులో 4 రకాలుగా మ్యుటేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఇళ్ళులు, ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకున్న వెంటనే ఆన్లైన్ విధానంలో ఆటో మ్యుటేషన్ (ఆన్‌లైన్‌లో పేరుతో ఆస్తి బదలాయింపు) జరుగుతోందని, అదేవిధంగా ఆస్తి పన్ను విధింపునకు అడ్మిన్‌ల లాగిన్‌లకు దరఖాస్తులు వస్తాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు

# త్వరలోనే పార్టీ నూతన కమిటీలను ప్రకటిస్తాం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం :** ప్రకటనపరిశీలకులతో కలిసి ఇవాళ పార్టీ కార్యాలయంలో సమావేశం కమిటీలపై తుది కసరత్తు దాదాపు పూర్తైందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ అనుబంధ కమిటీలు, నగర కమిటీల ఎంపిక పై అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సంస్థగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అనంతపురం నియోజకవర్గ టిడిపి పార్టీ అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికే కొన్నింటిపై నిర్ణయం తీసుకున్నప్పటికీ కొన్ని చోట్ల ఎక్కువ మంది పోటీ ఉన్నారు. గత ఐదేళ్లుగా పార్టీ కోసం ఎవరెవరు కష్టపడ్డారు గత ఎన్నికల్లో ఎవరు పని చేశారు. పార్టీ సభ్యత్వ నమోదు, ప్రస్తుతం సుపరిపాలన కార్యక్రమంలో ఎవరెవరు యాక్టీవ్ గా పాల్గొంటున్నారు వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు ఉంటాయన్నారు. ఇందులో తన గెలుపు కోసం పని చేసినా పని చేయకపోయినా. గత ఐదేళ్లలో పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అలాగే ఇటీవల పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో ఎలా పని చేశారన్నది కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ తుదిదశకు వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

**ఏలూరు జిల్లా**






:ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం విస్తృత స్థాయి సమావేశంలింగపాలెం మండల అధ్యక్షులు అన్నపనేని శాంతారావు ఆధ్వర్యంలో శనివారం లింగపాలెం మండలం రంగాపురం మాజీ సొసైటీ అధ్యక్షులు రెడ్డిన శ్రీను ఇంటి వద్ద లింగపాలెం మండల సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమములో మండల సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు. లు, వార్డ్ మెంబెర్స్, సర్పంచ్లు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యదర్శిలు, వివిధ విభాగాల మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఽ

# స్కూల్లో సమస్య తీర్చిన దాత

**వైఎస్ఆర్సిపి దిన్నేపాటి గజేంద్ర రెడ్డి**
**ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ రఫీ**



**లకిరెడ్డిపల్లి :** లక్కిరెడ్డిపల్లి మండలంలో దీన్నేపాడు గ్రామం హరిజనవాడ నందు స్కూల్ ఆవరణలో గత కొంతకాలంగా ఇబ్బంది ఎదురవుతున్న సమస్య చిన్నపిల్లలకు త్రాగునీరుతో ఇబ్బంది పడుతుంటే యువకులు కమ్మటి ఆంజనేయులు చుక్క రాంబాబు తెలియజేయగా వెంటనే స్పందించి నూతన 2000 డ్రమ్మును కొనుగోలు చేసి పైప్ లైన్ చేపించి పిల్లలకు త్రాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చిన దాత దిన్నేపాటి గజేంద్ర రెడ్డికి అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, శీను, దామోదర్ , ఓబులేసు, నాగరాజా, ఓబులేసు, రామయ్య, రెడ్డయ్య,బాబు, రతీప్, దర్బార్, మోహన్ బాబు,కృష్ణ,హరి , ఆంజనేయు లు , వెంకటరమణ , మదన్ మోహన్ , రవి , శ్రీను, లక్మయ్య , జయరామ పాల్గొన్నారు.

# అసమాన బహుముఖ ప్రజ్ఞాశాలి అబ్దుల్ కలాం

**(27 జూలై "మాజీ భారత రాష్ట్రపతి ఏ. పి. జె. అబ్దుల్ కలాం వర్ధంతి" సందర్భంగా)**

"అవుల్ పకీర్ జైనులబ్దిన్ అబ్దుల్ కలాం లేదా ఏ. పి. జె. అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931 రోజున తమిళనాడు, రామేశ్వరంలో పడవలు నడిపే కుటుంబంలో జన్మించాడు. పాఠశాల విద్య అనంతరం తిరుచురాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కాళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించారు. తర్వాత మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. 1958లో తన 27వ ఏట "డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ)"లో సైంటిస్టుగా చేరి ఉద్యోగపర్వం ప్రారంభించి, 1969లో ఇస్రోలో "ఎస్‌ఎల్‌వి-3", ప్రథమ "ఉపగ్రహ లాంచింగ్ వెహికిల్" ప్రయోగ ప్రాజెక్టు డైరెక్టర్ చేరారు. 1980లో ఎస్‌ఎల్‌వి-3ని విజయవంతంగా అంతరిక్ష కక్షలోకి ప్రయోగించి అంతర్జాతీయ అంతరిక్ష శాస్త్రవేత్తలు, సాధారణ ప్రజల దృష్టిని ఆకర్షించారు.

**మెసైల్ మ్యాచ్ ఆఫ్ ఇండియా:**

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రోలో సేవలు అందిస్తూ క్షిపణులు (మెసైల్స్), అణ్వాయుధాల రూపశిల్పిగా పలు కార్యక్రమాలకు మార్గనిర్దేశనం చేస్తూ ఇస్రోకు పలు విజయాలను అందజేశారు. దేశ ప్రజల అభిప్రాయం మేరకు నాటి రాజకీయ పార్టీలు అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా ఎంపిక చేశారు. ఇస్రోలో చేసిన అమూల్య అంతరిక్ష ప్రయోగాలను మెచ్చిన పౌర సమాజం ఆయనను "భారత క్షిపణి పితామహుడు" లేదా "మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అంటూ ముద్దుగా, ప్రేమ తో పిలుచుకున్నారు. 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా సేవలు అందించి "ప్రజల రాష్ట్రపతి" లేదా "పీపుల్స్ ప్రెసిడెంట్" అను పేరును తెచ్చుకున్నారు. 1992 నుంచి 1999 వరకు "భారత ప్రభుత్వ సైంటిఫిక్ అడ్వైజర్"గా రక్షణ శాఖకు సేవలు అందించారు. 1999 నుంచి 2001 వరకు ప్రభుత్వ "ప్రధాన శాస్త్రీయ సలహాదారు(ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్)"గా పని చేశారు. 1998లో పోక్రాన్-2 ప్రయోగానికి ముఖ్య సమన్వయ అధికారిగా పని చేసి, రాజస్థాన్ రాష్ట్రంలోకి పోక్రాన్ సమీపాన అణ్వాయుధాలను సమర్థవంతంగా పరీక్షించగలిగారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి మన భారత రత్న అబ్దుల్ కలాం:**

1998లో దేశ యువతకు దిశ నిర్దేశం చేస్తూ, భవిష్యత్తు భారతానికి మంచి నాయకులను అందించే ఉద్దేశంతో "లీడ్ ఇండియా 2020" అనే నినాదంతో యువతకు ప్రేరణాత్మక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. లాభదాయక వ్యవసాయం, సుస్థిరాభివృద్ధిలో టెక్నాలజీ వాడకం, ఆర్థిక ప్రగతి, ఆరోగ్య సురక్ష, యువతకు నైపుణ్య విద్య లాంటి లక్ష్యాలను చేరేందుకు తన శాయశక్తుల కృషి చేశారు. 2002లో నాటి ఎన్‌డిఏ ప్రభుత్వం చొరవతో భారత 11వ రాష్ట్రపతిగా పదవిని అలంకరించి, 2007 వరకు సేవలు అందించి, సామాన్యులకు అందుబాటులో ఉంటూ "పీపుల్స్ ప్రెసిడెంట్"గా ఖ్యాతి గడించారు. ప్రొఫెసర్, రచయిత, వక్త, శాస్త్రవేత్త లాంటి అన్ని పాత్రల్లో ఇమిడుతూ, బహుముఖ ప్రజ్ఞాశాలిగా రుజువు చేసుకున్నారు. తన జీవితకాలంలో వివిధ యూనివర్సిటీల నుంచి 7 గౌరవ డాక్టరేట్లు పొందడమే కాకుండా భారతప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక "వీర సావర్కర్", "రామానుజన్", "ఇందిరాగాంధీ జాతీయ సమైక్యత", "కింగ్‌చార్లెస్-2 పతకం," "వాన్ బ్రాన్", "పద్మ భూషన్", "పద్మ విభూషన్" లాంటి అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలు స్వీకరించిన కలాం విశేష కృషికి గుర్తింపుగా భారత అత్యున్నత పురస్కారం "భారత రత్న"ను కూడా అందుకున్నారు. రచయితగా ఇగ్నైటెడ్ మైండ్స్, మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, వింగ్స్ ఆఫ్ ఫైర్, లెర్నింగ్ హై టు ఫ్లై, ఇండియా విజన్ 2020, టర్నింగ్ పాయింట్స్, మై జర్నీ, గైడింగ్ సోల్, ది మిషన్ ఆఫ్ ఇండియా, ఇనిస్పైరింగ్ థాట్స్, యు ఆర్ బార్న్ టు బ్లూజమ్, ఫెయిల్యూర్ టు సక్సెస్, టార్గెట్ 3 బిలియన్, యూ ఆర్ యూనిక్, ఇండామిటబుల్ స్పిరిట్ లాంటి 25 వరకు పుస్తకాలు రచించారు.

**యువతకు మార్గనిర్దేశనం చేస్తూ వేదికపైననే కుప్పకూలి..:**

రాష్ట్రపతి పదవీకాలం ముగిసిన తర్వాత 2007 నుంచి 2015 వరకు అవిశ్రాంతంగా ప్రజలతో మమేకం అవుతూ, యువతకు సైన్స్ అండ్ టెక్నాలజీలో చేరాలంటూ పిలుపును ఇస్తూ, దేశవ్యాప్తంగా ఒక ఉపాధ్యాయుడి వలె కలియతిరుగుతూ, తుది శ్వాస విడిచే వరకు భారత యువతకు దిశ నిర్దేశం చేయడానికి కృషి చేశారు. తన జీవితకాలంలో లెక్కలేనన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలను సందర్శించి నాటి యువతను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ఉపన్యాసాలు ఇచ్చారు. 27 జూలై 2015 రోజున ఐఐఎం - షిల్లాంగ్ విద్యార్థులతో మాట్లాడుతూ, వేదిక పైననే కార్డియక్ అరెస్టుతో కన్ను మూశారు. అబ్దుల్ కలాం నిజాయితీతో కూడిన సరళమైన జీవన విధానం, నిస్వార్థ దేశ భక్తి, శాస్త్ర సాంకేతిక ప్రజ్ఞ, దేశ ప్రజల పట్ల అవ్యాజమైన ప్రేమ లాంటి సుగుణాలు నేటి పౌర సమాజానికి దారి దీపంగా నిలవాలని కోరుకుందాం, కలాం జీవనశైలినా అలవర్చుకునే ప్రయత్నాలు చేద్దాం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# జమ్మికుంట రూరల్ లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి..

**మోదీ కానుకగాటెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ...**






**కరీంనగర్** పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట రూరల్ విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట రూరల్ లో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణీ కార్య క్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివి ధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబి లిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ,ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిరవేణి ఐలయ్య యాదవ్ ,మండల కార్యదర్శి సమ్మయ్య , ఇల్లందు రాజమల్లు, బూత్ అధ్యక్షులు గుడ్ల రాజు ,రవి, శ్రీను, రాకేష్ , అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య సార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పేదరిక నిర్మూలనకు పి-4 విధానం - సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలి

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**




**ఎమ్మిగనూరు :** పేదరిక నిర్మూలనకు పి-4 విధానం - సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు మండల పరిషత్ కార్యాలయం నందు స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలన పి 4 (ప్రభుత్వ - ప్రైవేట్ - ప్రజల - భాగస్వామ్యం) విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్పంచులు, ఎంపిటిసి, వార్డు మెంబర్స్, పరిశ్రమ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...సమాజంలోని పేద, నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడం. ఇందుకోసం ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం మరి యు ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేద కుటుంబాలకు వ్యక్తిగతం, కుటుంబం, సంస్థ లేదా సామాజిక రూపంలో సహాయం చేయాలని సూచించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 7,730 కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని వాటిలో రూరల్ 4,957 అర్బన్ 2,366 కుటుంబాలు ఉన్నాయని వీటిలో 2,172 కుటుంబాలకు 363 మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయం తరుపున రెండు కుటుంబాలను దత్తత తీసుకున్నానని, ప్రతి ఒక్క ఉద్యోగి కూడా సమాజంలో అట్టడుగునా ఉన్న కుటుంబాలకు ఫైనాన్షియల్ గా కానీ నాన్ ఫైనాన్షియల్ గా కానీ, మార్గదర్శులు గా ముందుకు రావాలని సూచించారు. పి4 విధానాన్ని విజయవంతం చేసి నియోజకవర్గ ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడం ముఖ్యమ ని, ఇది ముఖ్యమంత్రి దూరదృష్టి యుక్త ఆలోచన అని అన్నారు. సమాజంలో సహాయం చేసే మనసు ఉన్న చాలా మంది ఉన్నారని వారు ఈ యెక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థిక, సామాజిక, నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి, ఎమ్మిగనూరు మండల అధికారి బిసి సంక్షేమ అధికారి ప్రసున్న, తాసిల్దారులు శేష ఫణి, శ్రీనివాసులు, రాజేశ్వరి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు

# ఓ వైపు పేదరిక నిర్మూలన ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి ఇదే నినాదంతో అందరం కష్టపడి పనిచేద్దాం అధికారులకు పరిటాల సునీత






**అనంతపురం :** ధర్మవరంలో పీ4 విజన్ 2047పై కీలక సమావేశంలో పేరూరు జలాశయంకు నీరందించాలన్నదే లక్ష్యమన్న ఎమ్మెల్యే సునీతరాప్తాడు నియోజకవర్గంలో ఓ వైపు పేదరిక నిర్మూలన చేస్తూ.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా పని చేద్దామని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో పీ4, రాప్తాడు నియోజకవర్గం స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ రామమోహన్, ఆర్డీఓ మహేష్ తో పాటు నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎమ్ఆర్ఒలు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఇందులో అత్యంత ప్రధాన్యతగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పేరూరు రిజర్వాయర్ వరకు 54 కి.మీ.ల సాగునీటి కాలువ, సోమరవాండ్ల పల్లి రిజర్వాయర్ నిర్మాణం ముఖ్యమైందన్నారు. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల పరిధిలో 1011.08 ఎకరాల భూమిని సేకరించగా ఇందులో కేవలం 95.16 ఎకరాలకు 5.20 కోట్ల రూపాయలు రైతులకు అందిందని.. మిగిలిన 915.92 ఎకరాలకు నేటి ధరల ప్రకారం చెల్లించాల్సి ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాలమధ్యలో రైతులకు చెందిన, ఎలాంటి పంటలు సాగు చేయని సుమారు 4 వేల ఎకరాల బీడు భూములున్నాయని.. ఈ భూముల్లో హార్టీకల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కనగానపల్లి మండలంలో సోలార్ మరియు పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామం, జాతీయ రహదారి సమీపంలో సుమారు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని. వాటిలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోరుచిక్కుడు పరిశ్రమకోసం నిర్మించిన నిర్మాణాలను ఉపయోగంలోకి తేవాలని, రామగిరి బంగారు గనులను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పించడం, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఒక ప్రత్యేక త్రాగునీటి పథకాన్ని మంజూరు చేయాల్సి ఉందన్నారు. రాప్తాడు ఆటో నగర్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పండమేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, నడిమివంక రక్షణ గోడ నిర్మించేలా, రైతులకు, చేతి వృత్తుల వారికి ఉపయోగపడేలా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులను గుర్తించాల్సి ఉందన్నారు. నియోజకవర్గానికి చెందిన చాలా మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అలాంటి వారికి కార్యక్రమాన్ని వివరించి.. పేద కుటుంబాల ఉన్నతి కోసం పని చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# చిన్నారులకు ఏది ఇష్టం... ఏది కష్టం...?

నెలల వయసు నుంచి స్కూల్ వయస్సు వరకు పిల్లలకు పోషకాహారం చాలా అవసరం. కొన్ని రకాల పదార్థాలంటేనే చిన్నారులకు మక్కువ. కొన్ని అంటే మొహం తిప్పుకుంటారు. ఇక్కడ ఏదన్నది కాదు ముఖ్యం వారికి అందాల్సిన పోషకాలు అందుతున్నాయా? లేదా? అన్నది తల్లిదండ్రులు చూసుకోవాల్సిన అంశం. ఈ నేపథ్యంలో ఏ వయసులో ఏ ఆహారం అందించొచ్చన్నది, పోషకాహార, వైద్య నిపుణుల సూచనలు ఎలా ఉన్నాయన్నది తెలుసుకుందాం.

**పసిపిల్లలు**

వీరికి ఈ వయసులో తల్లిపాలు లేదంటే ఫార్ములా మిల్క్ లేదంటే రెండూ కలిపి ఇవ్వొచ్చు. దాదాపుగా అన్ని పోషకాలు తల్లి పాల నుంచి అందుతాయి. కానీ, విటమిన్ డి తగినంత అందదు. అందుకే వీరిని ప్రతీ రోజూ సూర్యోదయం సమయంలో కొంత సమయం పాటు ఎండలో ఉంచితే విటమిన్ డి అందు తుంది. లేదంటే విటమిన్ డి చుక్కల మందు రూపంలో అందించాలి. అలానే ఐరన్ కూడా వీరికి తగినంత అందదు. అందుకే వైద్యులు ఐరన్, జింక్, విటమిన్స్ కూడిన డ్రాప్స్ ను సూచిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పూర్తి పోషకాహారాన్ని తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే వారి నుంచే పిల్లలకు పోషకాలు అందాలి కనుక. తగిన పోషకాహారం తీసుకోవడం వల్ల బ్రెస్ట్ మిల్క్ తగినంత ఉత్పత్తి ఉంటుందని ఎన్నో పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలు మినహా మరేమీ ఇవ్వకూడదు. పిల్లలకు రెండో ఏడాది ముగిసే వరకు బ్రెస్ట్ ఫీడింగ్ ను కొనసాగించాలి. ఆరు నెలల వయసులో శిశువులు ఘన ఆహారాన్ని తీసుకునేందుకు సిద్ధంగా ఉంటారు. కనుక వారికి రైస్, ఉడికించిన పండ్లు, కూరగాయలు ఇవ్వాలి. ఏడాది వయసుకు వచ్చిన తర్వాత సాధారణంగా ఇంట్లో తినే ఆహార పదార్థాలను ఒక్కొక్కటి యాడ్ చేయాలి. పిల్లలకు ఈ వయసు నుంచే రుచి తెలుస్తుంది. మంచి ఆహార అలవాట్లకు పునాది పడేది ఇప్పుడే. కొన్నింటి విషయంలో మోహం తిప్పుకుంటుంటే వాటిని పక్కన పెట్టేయకండి. అలా చేస్తే అది జీవితాంతం నిషేధ పదార్థంగా ఉండపోవచ్చు. ఒకవేళ ఏదైనా ఆహార పదార్థం సరి పడడం లేదని భావిస్తే పిల్లల వైద్య నిపుణు లకు తెలియజేస్తే వారు తగిన సూచనలు చేస్తారు.

**ఎంత మేర?**

పిల్లలు ఆకలి ఉన్నంత మేర తింటారు. కొంత తిన్న తర్వాత వద్దు అని ముఖం తిప్పుకుంటున్నారంటే వారి కడుపునిండినట్టుగానే అర్థం చేసుకోవాలి. పిల్లలు పెరిగేకొద్దీ వారిలో ఆకలి కూడా అలానే పెరగడం సహజంగానే జరుగుతుంది. ఒకవేళ పిల్లలు సరిగా ఆహారం తినడం లేదని మీరు గమనిస్తే ఆ విషయాన్ని పోషకాహార నిపుణుల దృష్టికి తీసుకెళ్లాలి. అలాగే, బరువు తగ్గుతూ ఉన్నా ఉపేక్షించ కుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

**అన్ని రుచులు**

కొత్త ఆహార పదార్థాలను రుచి చూసేలా చిన్నారులను ప్రోత్సహించాలి. పండ్లు, ఆకు కూరలు, గుడ్లు, కూరగాయలు, యోగర్ట్ లేదా పెరుగు ఇవి చాలా కీలకం. వీటిని పిల్లలు అవాయిడ్ చేయకుండా చూసుకుంటే చాలు. ఏడాది వయసు నుంచి పిల్లలు తోటి కుటుంబ సభ్యులు తినే వాటినే అనుసరిస్తుంటారు. కనుక కుటుంబ సభ్యుల ఆహార అలవాట్లు వారిపై ప్రభావం చూపిస్తాయి. శిశువుల ఆహారం విషయంలో జాతీయ శిశు సంక్షేమ శాఖ మార్గదర్శకాల కోసం ఈ లింక్ ను సందర్శించొచ్చు.

**ఏడాది తర్వాత...**

ఎదిగే వయసు కనుక పాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. తల్లిపాలే సరిపోవు కనుక విడిగా పాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎముకలు, దంతాలకు క్యాల్షియం చాలా అవసరం. శరీర నిర్మాణంలో కండరాలతోపాటు ఎముకలకూ అంతే ప్రాధాన్యం ఉంటుంది. ఒకవేళ పాలతో అలర్జీ ఉండి, పిల్లలు తీసుకోకపోతే సోయా మిల్క్, క్యాల్షియంతో కూడిన పండ్ల రసం, రైస్, ఓట్ మీల్ ఇవ్వాలి. ఈ వయసులో వైద్యులు క్యాల్షియం సప్లిమెంట్లను కూడా సూచించొచ్చు. అలాగే, పీచు పదార్థం చాలా అవసరం. ఇచ్చే ఆహారంలో ఇది తగినంత ఉండాలి.

**తక్కువ ఫ్యాట్**

పిల్లలకు ఫ్యాట్ అవసరమే కానీ పరిమితి దాట కూడదు. అందుకే తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారం ఇస్తే సరిపోతుంది. అలాగే, తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్,ట్రాన్స్ ఫ్యాట్ ఉండేలా శ్రద్ధ వహించాలి.

**ఐదేళ్ల తర్వాత శారీరక వృద్ధి**

పిల్లలకు ఐదేళ్ల వయసు నాటికి వారిలో మెదడు పూర్తిగా అభివృద్ధి చెందుతుంది. ఐదో ఏట నుంచి వారిలో అసలైన శారీరక వృద్ధి మొదలవుతుంది. ఇందుకోసం వారిలో తగినంత రక్త సరఫరా జరిగేందుకు వీలుగా ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలి. కానీ, తల్లిదండ్రులు నేడు సహజ ఆహారానికి బదులు ప్రాసెస్డ్ ఆహార పదార్థాలైన బిస్కట్లు, శాండ్ విచ్ లు, నూడుల్స్ (ఇవన్నీ ప్రాసెస్ చేసినవి, వేయించినవి), కాండీలు, చాక్లెట్లు ఇవ్వడం జరుగుతోంది. వీటి వల్ల



ట్రాన్స్ ఫ్యాట్ పిల్లలకు ఎక్కువ అందుతుంది. ఫలితంగా వారి శారీరక వృద్ధికి తీవ్ర హాని కలుగుతోందని ప్రముఖపోషకాహార నిపుణులు డాక్టర్ సువర్ణ పాఠక్ తెలిపారు. అలాగే, పిల్లలకు సరైన విటమిన్స్, ముఖ్యమైన పోషకాలు అందవు. ఇది కూడా వారిలో గ్యాస్ట్రో ఇంటెస్టినల్, పేగు సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. సాధారణంగా పిల్లల్లో విటమిన్ డి3 (ఎముకలకు),బి3(నరాలకు),బి12 (కండరాలకు),ఐరన్(రక్తానికి)చాలా అవసరం. పిల్లలు ఎదిగే క్రమంలో వారికి విటమిన్లు, మినరల్స్ తో కూడిన ఆహారం అందించే శ్రద్ధ తీసుకోవాలి. కనీస పోషకాలైన క్యాల్షియం, ప్రొటీన్స్, ఐరన్, విటమిన్స్ తో కూడిన సమతులాహారాన్ని అందించాలని డాక్టర్ సువర్ణ పాఠక్ సూచన.

**హెల్తీ బ్రేక్ ఫాస్ట్**

నేటి కాలం పిల్లలకు స్కూల్, క్రీడలు, ట్యూషన్స్, అదనపు ప్రావీణ్యాల్లో శిక్షణ వంటి వాటితో వారిలో ఉన్న శక్తి అంతా ఆవిరైపోతోంది. అందుకే ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పోషకాహార నిపుణులు డాక్టర్ గీతా ధర్మట్టి పలు రకాల ఆహార మెనూలను తెలియజేస్తున్నారు. 1.బ్రెడ్ స్లయిస్, దోశ, అటుకులు, అన్ని రకాల అల్పాహారాలు. 2.పాలు,పాల పదార్థాలు, గుడ్లు, సోయా మిల్క్. గుడ్లు ఏ రూపంలో అయినా తీసుకోవచ్చు. పాలు రోజూ 150 ఎం ఎల్.పెరుగు రోజూ 100 గ్రాములు. పనీర్, చీజ్3. పండ్లు, కూరగాయలు. రుతువుల వారీగా అందుబాటులో ఉండే పండ్లు, యాపిల్, బెర్రీస్, క్యారట్, పచ్చి బఠానీలు తీసుకోవాలి.

**అల్పాహారం ఆప్షన్స్**

మిల్క్ షేక్, పండ్లు లేదా పాలతో కార్న్ ఫ్లేక్స్ లేదా ఓట్స్ కలిపి తీసుకోవచ్చు. అటుకులను కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. ఆమ్లెట్, చపాతీ కలిపి తీసుకోవచ్చు. ఉడికించిన గుడ్డు తినిపించొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన ప్రకారం పిల్లలు రోజులో నాలుగు సార్లు ఫుల్ మీల్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆహారం కూడా తాజా పండ్ల రసాలు, ప్రొబయోటిక్ పెరుగు, కూరగాయలు (రసాలు, ఉడకబెట్టిన రూపంలో) కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే,చపాతీలు,పరాటాలు కూడా భాగం చేసుకోవాలి. మొలకెత్తిన ధాన్యం, బీన్స్ ను కూడా తీసుకోవడం వల్ల పోషకాహార బలం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది.

**ధాన్యాలు(గ్రెయిన్స్)**

ఆహారంలో ధాన్యాలు తప్పనిసరి.వీటిలో పోషకాలు, శక్తి అన్నవి పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి.తృణ ధాన్యాలతోపాటు, బ్రెడ్స్, ఓట్స్, బియ్యం తీసుకోవాలి. శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, అధికంగా షుగర్ ఉన్నవి, శాచురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉన్నవి, ఉప్పు, లేదా సోడియం, కేక్స్, బిస్కట్లకు దూరంగా ఉండాలి.

**పండ్లు, కూరగాయలు**

వీటితో నీరు, విటమిన్స్, మినరల్స్, పీచు (ఫైబర్) తగినంత లభిస్తాయి. చిన్నారులు ఐదు భాగాల పండ్లు, కూరగాయలను ఒక రోజులో తీసుకోవాలి.

**ఫ్యాట్స్, నూనెలు**

చిన్న పిల్లలు, టీనేజీ వయసులో ఉన్నవారికి కొవ్వులు, నూనె పదార్థాలు ఎంతో అవసరం. చిన్నారుల మానసిక వృద్ధికి ఇవి తోడ్పడతాయి. కొవ్వు అన్నది మన శరీరంలో ఇంధనంలా పనిచేస్తుంది. ఫ్యాట్ లో కరిగే విటమిన్ ఎ, డీ, ఈ, కే లను శరీరం గ్రహించేలా చేయగలదు. కొవ్వుతో కూడిన పదార్థాలు అధికంగా తీసుకుంటే బరువు పెరగడం, స్థూలకాయం, గుండె జబ్బులు తదితర ప్రమాదాలుంటాయి. అందుకే వీటిని తగినంత మోతాదులో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. నట్స్, అవొకాడో, కార్న్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ ను ఇందుకు ఎంచుకోవచ్చు.

**పాలు, పాల పదార్థాలు**

పాలు, పాల పదార్థాలు ఎన్నో పోషకాలకు నెలవు. వీటిలో విటమిన్ ఎ, డి, బి1, బి2, బి12 విటమిన్లు, మినరల్స్,ముఖ్యంగా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. చిన్నారులు, యుక్త వయసులోకి వచ్చిన వారికి పాలు చాలా అవసరం. ఎముకల వృద్ధికి అవసరమైన క్యాల్షియం అందుతుంది.

**మాంసం, బీన్స్**

మాంసం,పౌల్ట్రీ,చేపలు,బీన్స్, బఠానీలు, గుడ్లు, విత్తనాలు ఎన్నో పోషకాలకు నెలవు. ఆరోగ్యకరమైన ఆహారంలో వీటికి చోటుండాలి. మన శరీరంలో వివిధ రకాల పనులకు అవసరం. మాంసం కూడా విటమిన్ 12, ఐరన్ నిల్వలకు కేంద్రం. ఐరన్ అధికంగా ఉండడంతో అనీమియా నిరోధించడానికి సహాయపడుతుంది.

ఎక్కువ మంది పిల్లల్లో కనిపించేది ఇదే. రక్త హీనత కారణంగా నీరసంగా, పాలిపోయినట్టు కనిపిస్తారు. శాకాహారులైతే మాంసానికి ప్రత్యామ్నాయంగా సోయా,బీన్స్,గుడ్లు, పాలు, జున్ను, పెరుగు,పుట్టగొడుగులు,నట్స్,సీడ్స్‌ను వాడుకోవచ్చు.

**ఎంత మేర పాలు అవసరం?**

2-3 ఏళ్ల మధ్య చిన్నారులకు రెండు కప్పుల పాలు (480 ఎంఎల్) ఇవ్వాలి. 4-8 ఏళ్ల పిల్లలకు రెండున్నర కప్పులు (600 ఎంఎల్) ఇవ్వాలి. 9 ఏళ్లు దాటిన వారికి మూడు కప్పులు (720 ఎంఎల్) ఇవ్వాలని డాక్టర్ దేవయాని బెనర్జీ సూచించారు. కొవ్వు తీసిన పాలు, 1 శాతం ఫ్యాట్ ఉన్న పాలను ఉపయోగించడం మంచిదని ఆమె సూచించారు.

**అనారోగ్యంతో ఉన్నప్పుడు...**

అనారోగ్యంతో ఉన్నప్పుడు కడుపు మాడ్చకూడదు. శక్తితో కూడిన ధాన్యాలు, పాలు, ఉడికించిన కూరగాయలు కొంచెం చొప్పున ఎక్కువ సార్లు అందించాలి.పుష్కలంగా నీరు,ద్రవ పదార్థాలు ఇవ్వాలి.డీహైడ్రేషన్ రాకుండా అవసరమైతే ఓరల్ రీహైడ్రేషన్ ద్రావకాన్ని తాగించాలి.

**పోషకాహారంతో కూడిన భోజన నమూనా**

ఉదయం నిద్ర నుంచి లేచిన తర్వాత ఒక గ్లాస్ గోరు వెచ్చని, ఫ్యాట్ తక్కువగా ఉన్న పాలు అల్పాహారం కింద కోడిగుడ్డు ఆమ్లెట్, ఉల్లిగడ్డలు, టమాటా, పాల కూర, ముడి ధాన్యాలు, యాపిల్.ఉదయం 11 గంటల సమయంలో ఫ్రూట్ సలాడ్, తక్కువ ఫ్యాట్ ఉన్న యోగర్ట్ మధ్యాహ్నం భోజనం కింద రైస్, పండ్ల రసం. మాంసాహారులైతే లీన్ చికెన్. సాయంత్రం పాలకూర, పుట్టగొడుగుల కట్లెట్. బాదం గింజలతో తాజా పండ్ల రసం (యాపిల్ లేదా జామ లేదా నిమ్మ) రాత్రి భోజనం కింద మల్టీ గ్రెయిన్ (ఒకటికి మించిన ధాన్యాలతో పట్టించిన పిండి) పుల్కాలు, పప్పు, పనీర్, పుట్టగొడుగులతో కూడిన కూర తీసుకోవాలి. నిద్రకు ముందు గ్లాస్ గోరువెచ్చని పాలు తాగాలి.

**గోధుమలు వద్దు**

చిన్నారులకు గోధుమలతో కూడిన ఆహారం ఇవ్వడం సరికాదని డాక్టర్ కాశిష్ ఎ చాబ్రియా అభిప్రాయం. దీనిలో గ్లూటెన్ ఉండడం వల్ల పేగులను జిగటలా మార్చి ఆహారాన్ని సరిగా ముందుకు పోనివ్వదని వివరించారు.చాలా మంది పిల్లలకు గ్లూటెన్ పడదు కనుక, దాన్ని డైట్ నుంచి మినహాయించడం మంచిదంటున్నారు.

**శారీరక కదలికలు**

పిల్లలకు రోజువారీ శారీరక శ్రమ అవసరం. బలమైన ఎముకలు, తగినంత కండరాల బలం కోసం శారీరక కదలికలు ఉండేలా చూడాలి. నడక, పరుగు, ఇతర క్రీడలు ఉపయోగపడతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకం. కనుక వారు చేయడం ద్వారా పిల్లలను ప్రోత్సహించొచ్చు.

**వేటిలో ఏ పోషకాలు**

పిల్లలకు సమతుల పోషకాహారం ఎంతో ప్రాధాన్యమని ఇక్కడ చెప్పుకున్నాం. అవేంటన్న సందేహం రావచ్చు. కనుక పోషకాలు ఏవి, ఎందులోఅవి లభ్యమవుతాయన్నది తెలుసుకోవచ్చు.

**ప్రొటీన్స్**

శరీరంలో కణాల నిర్మాణానికి ప్రొటీన్లు అవసరం. ఆహారాన్ని శక్తిగా మార్చేందుకు, ఇన్ఫెక్షన్ పై పోరాడేందుకు, ఆక్సిజన్ ను సరఫరా చేసేందుకు ప్రొటీన్లు అవసరం. మాంసం, పౌల్ట్రీ, చేపలు, గుడ్లు, నట్స్ (బాదం, అక్రూట్ తదితర), బీన్స్, పాల ఉత్పత్తుల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

**కార్బోహైడ్రేట్స్**

శరీరానికి శక్తినందించే కీలక వనరులు ఇవి. కొవ్వు, ప్రొటీన్లను శరీర కణజాల నిర్మాణానికి ఉపయోగించేందుకు ఇవి అవసరం. చక్కెరలు, గంజి, పీచు పదార్థాలు ఇలా భిన్న ఆహార పదార్థాల్లో కార్బొహైడ్రేట్స్ తగినంత ఉంటాయి. చిన్నారులకు మాత్రం చక్కెరలు కాకుండా, ఇతర రూపాల్లో ఇవి అందేలా శ్రద్ధ తీసుకోవాలి. బ్రెడ్స్, ధాన్యాలు, బియ్యం, ఆలుగడ్డల్లో కార్బొహైడ్రేట్లు పుష్కలం.

**ఫ్యాట్స్**

కొవ్వు పదార్థాలు పిల్లలకు అధికంగా ఇవ్వకూడదు. కానీ, తగినంత మోతాదు అవసరమే. కొన్ని రకాల పోషకాలను శరీరం తగిన విధంగా వినియోగించుకునేందుకు ఇవి అవసరమవుతాయి. కొవ్వులు అధికంగా ఉండే వాటిలో హోల్ మిల్క్ పదార్థాలు, వంట నూనెలు, మాంసం, చేపలు, నట్స్.

**క్యాల్షియం**

ఎముకలు, దంతాలకు అవసరమైన మూలకం క్యాల్షియం. నరాలకు, రక్తం గడ్డ కట్టేందుకూ, కండరాలకు, గుండె పనితీరుకూ క్యాల్షియం అవసరమవుతుంది. పాలు, పెరుగు, ఐస్ క్రీమ్, గుడ్డు పచ్చసొన, క్యాబేజీ, పాలకూర తదితర పదార్థాల్లో క్యాల్షియం తగినంత లభిస్తుంది.

# 12 జ్యోతిర్లింగాలు ఎక్కడున్నాయో తెలుసా..? వాటి ప్రత్యేకత ఏంటి..?



శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శివుని పూజలో పాల్గొంటారు. ఉపవాసం చేసి, రాత్రి జాగరణ చేస్తారు. ఈ సందర్భంలో 12 జ్యోతిర్లింగాల గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమైనది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ జ్యోతిర్లింగాలకు ప్రతి ఒక్కదానికి విశేషమైన ప్రత్యేకత ఉంది. జ్యోతిర్లింగాలు శివుని కాంతి రూపం అని చెబుతారు. ఈ 12 జ్యోతిర్లింగాలపై శివుని ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని అక్కడ పూజలు చేసిన వారికి శివుని కృప లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

**సోమనాథ జ్యోతిర్లింగం..** గుజరాత్ లోని సౌరాష్ట్రంలో సోమనాథ జ్యోతిర్లింగం మొదటి జ్యోతిర్లింగంగా గుర్తించబడింది. ఇది శివుని ప్రధాన పూజా స్థలాలలో ఒకటి.

**మల్లికార్జున జ్యోతిర్లింగం..** శ్రీశైలం పర్వతంపై కృష్ణానది ఒడ్డున మల్లికార్జున జ్యోతిర్లింగం ఉంది.ఇది ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.

**మహాకాలేశ్వర జ్యోతిర్లింగం..** ఉజ్జయినిలో ఉన్న మహాకాలేశ్వర జ్యోతిర్లింగం దక్షిణాభిముఖంగా ఉన్న ఏకైక జ్యోతిర్లింగంగా ప్రసిద్ధి పొందింది. ఇది మధ్యప్రదేశ్ లో ఉంది.

**ఓంకారేశ్వర జ్యోతిర్లింగం..** ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నర్మదా నది ఒడ్డున ఇండోర్ సమీపంలోని మాల్వా ప్రాంతంలో ఉంది.

**భీమాశంకర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని పూణే సమీపంలోని సహ్యాద్రి పర్వత శ్రేణులపై ఉన్న భీమాశంకర జ్యోతిర్లింగం కూడా ప్రధానంగా గుర్తించబడింది.

**కేదారనాథ జ్యోతిర్లింగం..** హిమాలయాల్లో కేదార్ పర్వతంపై ఉన్న కేదారనాథ జ్యోతిర్లింగం ఉత్తరాఖండ్ లో ప్రసిద్ధి చెందింది. ఇది అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా భావిస్తారు.

**కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం..** ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం పవిత్ర కాశీలో ప్రసిద్ధి చెందినది. ఇది శివుని అతి ముఖ్యమైన పూజా స్థలాలలో ఒకటి.

**త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం ఎంతో విశిష్టమైనది.

**వైద్యనాథ జ్యోతిర్లింగం..** జార?ండ్ లోని దేవఘర్లో ఉన్న వైద్యనాథ జ్యోతిర్లింగం మత విశ్వాసాల ప్రకారం చితాభూమి అని పిలువబడింది. ఇది ప్రధాన జ్యోతిర్లింగాలలో ఒకటి.

**నాగేశ్వర జ్యోతిర్లింగం..** గుజరాత్ లో ద్వారకా పురి సమీపంలో ఉన్న నాగేశ్వర జ్యోతిర్లింగం శివుని ఇష్ట ప్రకారం ప్రసిద్ధి చెందింది.

**రామేశ్వర జ్యోతిర్లింగం..** తమిళనాడులోని రామనాథంలో ఉన్న రామేశ్వర జ్యోతిర్లింగం 11వ జ్యోతిర్లింగంగా గౌరవించబడింది.

**ఘృష్టేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని సంభాజీనగర్ లో దౌలతాబాద్ సమీపంలో ఉన్న ఘృష్టేశ్వర జ్యోతిర్లింగం శివుని 12వ జ్యోతిర్లింగం.

# ఔషధ గుణాల రోజా....ఆరోగ్యానికి రాజా

చూడగానే ఎంతో అందంగా కన్పించే రోజా పూలకు ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అవి అందానికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు. రోజా రేకులను తినడం వల్ల పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఒకసారి చూద్దాం...

**వీర్యవృద్ధి :** రోజా రేకులు మీ శృంగార జీవితానికి చాలా దోహదం చేస్తాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, రోజా రేకులను రోజూ గుప్పెడు తింటూ వస్తే అవి మన శరీరంలోని దోషాలను పోగొడుతాయి. తద్వారా రక్తశుద్ధి జరుగుతుంది. అంతేకాక సహజంగానే వీటికి వీర్యవృద్ధిని కలిగించే గుణముంది.

**మొటిమలు, నల్లమచ్చలు మటుమాయం :** యుక్త వయసులో హార్మోన్ల ప్రభావంతో యువతీ యువకులకు మొహంపై వచ్చే మొటిమలు, తద్వారా ఏర్పడే నల్లమచ్చలను పోగొట్టడంలో రోజా రేకులు సమర్థవంతంగా పనిచేస్తాయి. రేకులను నీటిలో బాగా మరిగించాలి. తర్వాత వాటిని బయటకు తీసి ముద్దగా నూరాలి. దీనికి



ముల్తానీ మట్టి కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వారంలో ఒక్కసారి మీ మొహంపై రాసుకుంటే సత్ఫలితం ఉంటుంది. క్రమేపీ నల్లమచ్చలు తగ్గిపోవడం మీరు గుర్తించవచ్చు. అంతేనా...రోజా రేకులు మీ మొహ చర్మాన్ని ఆరోగ్యవంతంగా కూడా ఉంచడంలో ఇవెంతగానో దోహదపడతాయి.

**రోజా రేకుల కషాయం :** రోజా రేకులతో తయారు చేసే కషాయం కూడా ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్లలో లభించే ఔషధాల కంటే కూడా ఇది బాగా పనిచేస్తుంది. మీ చర్మానికి మెరుపును అందిస్తుంది. చర్మంపై ప్రధానంగా మొహంపై మొటిమల వల్ల ఏర్పడిన కూపములను ఇది తగ్గిస్తుంది. దీనిని మీరు మీ ఇంట్లోనే స్వయంగా తయారు చేసుకోవచ్చు. మీకు కావాల్సిందల్లా రోజా రేకులు, నీరు మాత్రమే.

**మనసుకు ప్రశాంతత :** రోజా పూల నుండి వచ్చే సువాసనను ఆస్వాదించడం వల్ల మీకు శారీరకంగానే కాక మీ మనసుకు కూడా ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుంది. వేడి నీటిలో రోజా రేకులతో పాటు కొంత బాత్ సాల్ట్‌ని కలిపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పద్ధతి ప్రకారం, మీరు గనుక పీల్చితే తప్పకుండా ఉపశమనం లభించి, చురుగ్గా మారుతారు.

**నాజూకుతనానికి :** రోజా రేకుల్లో ఉండే పదార్థాలు నాజూకుతనానికి బాగా ఉపయోగపడుతాయి. కొద్దిగా మెంతులు, రోజా రేకులు కలిపి చేసుకున్న పేస్టును తినడం లేదా రోజా రేకులతో కాచిన కషాయాన్ని తాగినా మీరు సన్నబడతారు. అంతేకాక రోజా రేకులు జీవక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా మీరు సన్నబడే అవకాశముంటుంది.

# ఓటీపీలు చెప్పకపోయినా.. మీ బ్యాంకు ఖాతా హ్యాక్.. అర్జెంటుగా ఈ టిప్స్ తెలుసుకోకపోతే డేంజర్..

సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు అకౌంట్‌లో డబ్బు కొట్టేయడానికి సరికొత్త మార్గాలు వెతుక్కుంటు న్నారు. ఇప్పుడు వాళ్లకు మీ మనీ కాజేయడానికి మీ మొబైల్‌కు వచ్చే ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు కూడా అవసరం లేదు. ఇటీవల కాలంలో ఈ కేటుగాళ్లు మీకు బ్యాంకుల నుంచి వచ్చినట్లుగా నకిలీ మెసేజ్‌లు పంపిస్తున్నారు. మీరు పొరపాటున ఆ లింకులపై క్లిక్ చేశారో అంతే సంగతులు, మీ ఖాతాలోని డబ్బు క్షణాల్లో మాయం అవుతుంది.ఆమెకు మీరు ఒక బహుమతి గెలుచుకున్నారని మెసేజ్ వచ్చింది. కానీ ఆ మెసేజ్‌లో ఉన్న ఒక చిన్న తప్పును ఆమె గమనించింది. అనుమానం రావడంతో ఆ మోసం నుంచి ఆమె తప్పించుకోగలిగింది. కానీ అందరికీ ఆమెలాంటి పరిశీలన ఓపిక తెలివి ఉండకపోవచ్చు. సురక్షితంగా ఉండాలంటే ఏం చేయాలి.. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా, మెసేజ్‌లు పంపినా చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ లాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ షేర్ చేసుకోవద్దు. అది ఎంత నమ్మకంగా అనిపించినా తొందరపడొద్దు. డిస్కౌంట్లు, వోచర్లు, క్యాష్ రివార్డులు అంటూ ఆఫర్లు ఇచ్చే లింకులపై అస్సలు క్లిక్ చేయవద్దు.అవి మిమ్మల్ని ట్రాప్ చేయడానికే అని గుర్తుంచుకోవాలి. యాప్స్ డౌన్‌లోడ్ చేసుకునేటప్పుడు నమ్మకమైన ప్లే స్టోర్ లేదా




యాప్ స్టోర్ వంటి వాటి నుంచే చేసుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ దొరికే యాప్స్ అస్సలు వద్దు. ఎందుకంటే ఆ యాప్‌లు మీ ఫోన్ కెమెరా, ఫొటో గ్యాలరీ వంటి వాటికి యాక్సెస్ తీసుకుంటాయి.వాటితో స్కామర్లు కేవైసీ మోసాలు చేస్తారు. ఒకవేళ మీకు ఏదైనా అనుమానాస్పదమైన ఫోన్ కాల్ వస్తే, వెంటనే స్పందించవద్దు. ముందు ఆ విషయాన్ని అధి కారిక మార్గాల ద్వారా క్రాస్ చెక్ చేసుకోవాలి. అవసరమైతే వస్తే అధికారులకు ఫోన్ చేయాలి. అప్పుడే మోసాల బారిన పడకుండా సురక్షితం గా ఉండగలరు. కాల్ మెర్జింగ్ స్కామ్ ఈ ట్రిక్‌లో స్కామర్ మీకు ఫోన్ చేస్తాడు. తెలిసిన వ్యక్తిలా మాట్లాడుతూ ఏదో ఒక ఈవెంట్ కవర్ చేయమని అడుగుతాడు. మీరు మాట్లాడుతుండగానే మరో నంబర్ నుంచి మీకు కాల్ వస్తుంది. అప్పుడు స్కామర్ రెండో కాల్ ఏదో వీఐపీ నుంచి అని నమ్మించి, రెండు కాల్స్‌ను మెర్జ్ చేయమని అడుగుతాడు. మీరు మెర్జ్ చేయగానే, హ్యాకర్ మీ మాటలు వింటూ ఉంటాడు. మీరు బ్యాంకు నుంచి గానీ, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి యాప్‌ల నుంచి గానీ వచ్చే ఓటీపీలను చెప్పేస్తే అవి వాళ్లకు తెలిసిపోతాయి. అంతే, మీ అకౌంట్లు హ్యాక్ చేసి డబ్బు కొట్టేస్తారు. మీ ఫ్రెండ్‌కి ఫ్రెండ్‌ని అని కూడా చెప్తారు జాగ్రత్త. మాల్వేర్ స్కామ్ హ్యాకర్లు ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్‌లో, రిమోట్ యాక్సెస్ (ట్రోజన్‌లు )లో మాల్వేర్‌ను దాచిపెడతారు. ఈ మాల్వేర్‌తో స్కామర్లు మీ ఫోన్‌ను మీకు తెలియకుండానే కంట్రోల్ చేయగలరు. ఉదాహరణకు, గతేడాది మే 21న హసన్ సబ్-డివిజన్‌కు చెందిన ఒక డీఎస్పీ ఏకంగా రూ.15.98 లక్షలు పోగొట్టుకున్నారు. ఆయన ఒక నేషనలైజ్డ్ బ్యాంకు నుంచి వచ్చినట్లుగా ఉన్న మెసేజ్‌లోని లింక్ ద్వారా ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసుకు న్నారు. ఆ లింక్‌లో మాల్వేర్ ఉండటంతో, హ్యాకర్లు ఆయన ఫోన్‌లోకి ఈజీగా ఎంటర్ అయిపోయారు.

# ఆ మ్యాచ్ తో టెస్ట్ క్రికెట్ కు బుమ్రా గుడ్ బై


జస్ ప్రీత్ బుమ్రా గురించి ఒక సంచలన వార్త బయటకు వచ్చింది. టీమిండియా మాజీ క్రికెటర్ ఒకరు, బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవచ్చని చెప్పారు. దీనికి కారణాన్ని కూడా వివరించారు. లార్డ్స్ టెస్ట్ మ్యాచ్‌లో 7 వికెట్లు తీసిన భారత జట్టు ఫాస్ట్ బౌలర్, మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. జస్ ప్రీత్ బుమ్రా ఈ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్‌పై ఇప్పటివరకు ఒకే వికెట్ తీశాడు. అతను ఆడుతున్నంతసేపు తన రిథమ్ పట్టుకోవడానికి కష్టపడ్డాడు. ఈ సమయంలో అతను పూర్తిగా ఫిట్‌గా కనిపించలేదు, దీనివల్ల తన లెవల్ కు తగ్గట్లు స్పీడుతో బౌలింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అతని గురించి షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. టీమిండియా మాజీ బ్యాట్స్‌మెన్ మహ్మద్ కైఫ్, జస్ ప్రీత్ బుమ్రా గురించి పెద్ద వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా త్వరలోనే టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవచ్చని కైఫ్ అన్నాడు. “టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా రాబోయే టెస్ట్ మ్యాచ్‌లలో ఆడకపో వచ్చు, అతను రిటైర్మెంట్ కూడా తీసుకోవచ్చు” అని కైఫ్ అన్నాడు. బుమ్రా గాయాలతో బాధపడుతున్నాడని, అందుకే అతను తన రిథమ్ లో కనిపించడం లేదని చెప్పాడు. బుమ్రా చాలా ఆత్మగౌరవం ఉన్న వ్యక్తి అని, ఒకవేళ తను నూటికి నూరు శాతం ఇవ్వలేకపోతే, దేశానికి మ్యాచ్‌లు గెలిపించలేకపోతే, అప్పుడు తనే ఆడనని చెప్తాడని నాకు అనిపిస్తుంది అని కైఫ్ అన్నాడు. వికెట్లు తీయకపోవడం ఒక విషయం అయితే, మాంచెస్టర్ టెస్ట్‌లో అతను బౌలింగ్ చేసిన




వేగం చాలా తక్కువగా ఉందని కైఫ్ అన్నాడు. మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో వికెట్ కీపర్ అతని బంతిని అందుకోవడానికి ముందుగా డ్రైవ్ చేసి క్యాచ్ పట్టిన తీరు, బుమ్రా పూర్తిగా ఫిట్‌గా లేదని సూచిస్తుంది. బుమ్రా ఫిట్‌గా ఉంటే, అతను ఎప్పుడు కావాలంటే అప్పుడు వికెట్లు తీయగలడని కైఫ్ అన్నాడు. “బుమ్రాలో ఇప్పటికీ దేశం కోసం ఆడే ప్యాషన్ అలాగే ఉంది, కానీ అతను తన శరీరం, ఫిట్‌నెస్‌తో ఓడిపోయాడు. అతని శరీరం సహకరించడం లేదు. కాబట్టి అతను టెస్ట్ క్రికెట్ ఆడటానికి నిరాకరించవచ్చని నాకు అనిపిస్తుంది” అన్నారు .రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఆర్. అశ్విన్ తర్వాత బుమ్రా కూడా టెస్ట్ జట్టులో కనిపించకపోవచ్చని కైఫ్ అన్నాడు. అభిమానులు వీరు లేకుండా టెస్ట్ క్రికెట్ చూడటానికి అలవాటు పడాల్సి ఉంటుంది. కైఫ్ మాట్లాడుతూ.. “నాకు అనిపించినది తప్పు కావాలని నేను కోరుకుంటున్నాను, బుమ్రా టెస్ట్ క్రికెట్‌లో భవిష్యత్తులోనూ ఆడాలి. కానీ ఈ సమయంలో అతను టెస్ట్ క్రికెట్‌ను అస్సలు ఎంజాయ్ చేయడం లేదు, అతని శరీరం అలసిపోయినట్లు కనిపిస్తుంది.” ఈ టెస్ట్ సిరీస్‌లో జస్ ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు 13 వికెట్లు తీసినప్పటికీ, మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో మాత్రం అతను అస్సలు రిథమ్ లో కనిపించడం లేదు.

# రూ.8.67 లక్షల కోట్లు ఒక్కరోజే సెన్సెక్స్ 721 పాయింట్లు పతనం


ముంబై, : దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో నష్టాలపాలయ్యాయి. దీంతో కేవలం రెండు రోజుల్లోనే మదుపరుల సంపద దాదాపు రూ.9 లక్షల కోట్లు హరించుకుపోయింది. శుక్రవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.08 పాయింట్లు లేదా 0.88 శాతం పడిపోయి నెల రోజుల కనిష్ఠాన్ని తాకుతూ 81,463.09 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 786.48 పాయింట్లు దిగజారింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 225.10 పాయింట్లు లేదా 0.90 శాతం కోల్పోయి నెల రోజుల కనిష్ఠ స్థాయిని సూచిస్తూ 24,837 వద్ద నిలిచింది. గురువారం సెన్సెక్స్ 542.47 పాయింట్లు, నిఫ్టీ 157.80 పాయింట్లు పడిపోయాయి. సెల్లింగ్ ప్రెషర్‌తో.. మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేయడంతో ఆర్థిక, ఐటీ, చమురు-గ్యాస్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొన్నది. దీనికతోడు విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో మార్కెట్లు మరింతగా నష్టపోయాయని తాజా ట్రేడింగ్ సరళిని ఈక్విటీ విపణుల్లోని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రంగాలవారీగా.. యుటిలిటీస్, పవర్, చమురు-గ్యాస్, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, మెటల్ రంగాల షేర్లు 2.37 శాతం నుంచి 1.64 శాతం వరకు నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్‌లో నమోదైన సంస్థల్లో బజాజ్ ఫైనాన్స్ షేర్ విలువ గరిష్ఠంగా 4.73 శాతం పడిపోయింది. క్యూ1 ఆర్థిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు పెట్టుబడులకు ఆసక్తి చూపలేదు. పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, టాటా మోటర్స్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్ల విలువ కూడా పెద్ద ఎత్తునే దిగజారింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.88 శాతం, మిడ్‌క్యాప్ 1.46 శాతం చొప్పున క్షీణించాయి. రూ.8,67,407 కోట్లు ఆవిరిగత రెండు రోజుల్లో స్టాక్ మార్కెట్లలో నమోదైన నష్టాలు.. లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపదను ఆవిరి చేశాయి. వరుసగా గురు, శుక్రవారాల్లో సెన్సెక్స్ 1,263.55 పాయింట్లు, నిఫ్టీ 382.90 పాయింట్లు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బీఎస్ఈ నమోదిత ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల మార్కెట్ విలువ రూ.8,67, 406.75 కోట్లు హరించుకుపోయి రూ.4,51, 67,858.



16 కోట్ల (5.22 ట్రిలియన్ డాలర్లు)కు పరిమితమైంది. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) గడిచిన రెండు రోజుల్లో రూ.4,500 కోట్లకుపైగా పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం గమనార్హం. క్రమేణా క్షీణిస్తున్న ఫారెక్స్ నిల్వలుదేశంలో విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు ఈ నెల 18తో ముగిసిన వారం రోజుల్లో మరో 1.183 బిలియన్ డాలర్లు క్షీణించాయి. దీంతో 695.489 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని ఆర్బీఐ శుక్రవారం ప్రకటించింది. అంతకుము ందు వారం కూడా 3.064 బిలియన్ డాలర్లు పడిపోయాయి.

# వీళ్ల చేతిలో బాల్ పడితే బ్యాటర్ పక్కా ఫెవీలియన్ కే టాప్ 5 వికెట్ కీపర్లు వీళ్లే

క్రికెట్ మైదానంలో ప్రతి బంతికి యాక్టివ్ గా ఉండే ఆటగాడు ఎవరైనా ఉన్నారంటే అది కచ్చితంగా వికెట్ కీపరే. ఏ మ్యాచ్‌లోనైనా వికెట్ కీపర్ పట్టే ఒక క్యాచ్ లేదా చేసే ఒక స్టంపింగ్ మ్యాచ్ రిజల్ట్ పూర్తిగా మార్చేయగలదు. వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ సుదీర్ఘ చరిత్రలో చాలా మంది గొప్ప వికెట్ కీపర్లు వచ్చారు, కానీ కొందరు మాత్రమే తమ అద్భుతమైన క్యాచ్ పట్టే నైపుణ్యంతో రికార్డులు సృష్టించారు. వన్డే క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన టాప్-5 వికెట్ కీపర్లు ఎవరో ఈ వార్తలో తెలుసుకుందాం. వన్డే క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన టాప్ 5 వికెట్ కీపర్లు:ఆడమ్ గిల్‌క్రిస్ట్ - ఆస్ట్రేలియాఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్, 1996 నుండి 2008 వరకు ఆడిన 287 మ్యాచ్‌లలో 417 క్యాచ్‌లు పట్టాడు. మొత్తం 472 మందిని ఔట్ చేయడంలో పాలు పంచుకున్నాడు (క్యాచ్‌లు ం స్టంపింగ్‌లు). ప్రతి ఇన్నింగ్స్‌లో అతని సగటు 1.679 డిస్మిస్సల్స్. అతను ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 6 క్యాచ్‌లు పట్టి రికార్డు సృష్టించాడు. మార్క్ బౌచర్- దక్షిణా ఫ్రికాదక్షిణాఫ్రికాకు చెందిన నమ్మకమైనవన్డే క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన వికెట్ కీపర్ మార్క్ బౌచర్ ఈ జాబితాలో రెండో స్థాన ంలో ఉన్నాడు. అతను 295 వన్డేలలో 402 క్యాచ్‌లు




పట్టి, మొత్తం 424 మంది ఆటగాళ్లను పెవిలియన్ పంపాడు. ప్రతి ఇన్నింగ్స్‌కు 1.462 డిస్మిస్సల్స్ సగటుతో బౌచర్, గిల్‌క్రిస్ట్‌కు గట్టి పోటీ ఇచ్చాడు. కుమార్ సంగక్కర - శ్రీలంకశ్రీలంకకు చెందిన గొప్ప వికెట్ కీపర్-బ్యాటర్ కుమార్ సంగక్కర, 404 మ్యాచ్‌లలో 353 ఇన్నింగ్స్‌లలో వికెట్ కీపింగ్ చేశాడు. అతను మొత్తం 383 క్యాచ్‌లు పట్టి బ్యాటర్లను వెనక్కి పంపాడు. స్టంపింగ్‌లతో కలిపి మొత్తం 482 మందిని ఔట్ చేశాడు. అతని ప్రతి ఇన్నింగ్స్ సగటు 1.365 డిస్మిస్సల్స్. ఎంఎస్ ధోని భారత్భారత్ అత్యంత సక్సెస్ ఫుల్ కెప్టెన్లలో ఒకరైన ఎంఎస్ ధోని, తన కెప్టెన్సీతో పాటు వికెట్ల వెనుక కూడా అద్భుతాలు చేశాడు. 350 వన్డేలలో అతను 321 క్యాచ్‌లు పట్టి, మొత్తం 444 మందిని ఔట్ చేయడంలో పాలుపంచుకున్నాడు. స్టంపింగ్‌లలో అయితే అతను అందరికంటే ముందు ఉన్నాడు. అతను మొత్తం 123 స్టంపింగ్‌లు చేసి, ఇప్పటివరకు రికార్డు సృష్టించాడు. అతని డిస్మిస్సల్ సగటు ప్రతి ఇన్నింగ్స్‌కు 1.286. ముష్ఫికర్ రహీమ్ బంగ్లాదేశ్బంగ్లాదేశ్‌కు చెందిన ముష్ఫికర్ రహీమ్, 274 మ్యాచ్‌లలో 258 ఇన్నింగ్స్‌లలో వికెట్ కీపింగ్ చేశాడు. అతను 241 క్యాచ్‌లు పట్టి, మొత్తం 297 మందిని ఔట్ చేశాడు. అతని ప్రతి ఇన్నింగ్స్ సగటు 1.151 డిస్మిస్సల్స్. ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 5 క్యాచ్‌లు పట్టిన రికార్డు కూడా అతని పేరు మీద ఉంది. ఇది అతన్ని ఈ జాబితాలో ఐదో స్థానంలో నిలిపింది.

# యులిప్ ప్లాన్ గురించి విన్నారా ఒకే పాలసీలో బీమా పెట్టుబడి ప్రయోజనాలు

మనలో చాలామందికి పెట్టుబడి, బీమా వంటి విషయం అంతగా అర్థం కావు. అందుకే ఎందులో పొదుపు చేయాలి? ఏ ఇన్సూరెన్స్ ప్లాన్ మంచిది? అనే ప్రశ్నలు తలెత్తుతుంటాయి. అలాగే మార్కెట్లో ఎన్ని రకాల పాలసీలు ఉన్నాయో సరిగా అవగాహన ఉండదు. అయితే, రిస్క్ లేకుండా ఇన్వెస్ట్‌మె ంట్, ఇన్సూరెన్స్ ప్రయోజనాలు ఒకే పథకం ద్వారా పొందవచ్చని మీకు తెలుసా? ఈ రెండు ప్రయోజనాలను అందిస్తున్న ఆ పాలసీ పేరే యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్. మరి, ఈ స్కీం ద్వారా ఏఏ ప్రయోజనాలు ఉంటాయో.. తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో చూద్దాం. యులిప్ ద్వారా మీరు స్టాక్ మార్కెట్ లేదా డెట్ ఫండ్లలో పెట్టుబడి పెడతారు. మీకు బీమా కవరేజ్ కూడా లభిస్తుంది. కానీ ప్రతి పెట్టుబడి లాగే దీనికి స్వంత ప్రయోజనాలు ఉంటాయి. అలాగే కొన్ని జాగ్రత్తలు కూడా అవసరం. యులిప్ అంటే ఏమిటి ఇది బీమా, పెట్టుబడి రెండింటి ప్రయోజనాలను అందించే జీవిత బీమా పాలసీ. ఇది (భారత బీమా నియంత్రణ అభివృద్ధి ప్రాధికార సంస్థ) ద్వారా నియంత్రించబడుతుంది. మీరు చెల్లించే ప్రీమియంలో కొంత భాగం మీ జీవిత బీమా కవర్ కోసం ఉపయోగిస్తారు సాంప్రదాయ బీమా పాలసీలు,లతో పోలిస్తే యులిప్ మీ కుటుంబానికి ఆర్థిక భద్రతను అందిస్తుంది. మిగిలిన డబ్బును ఈక్విటీ, డెట్ లేదా మనీ మార్కెట్ ఫండ్స్ వంటి వివిధ ఫండ్లలో పెట్టుబడి పెడతారు. ఉదాహరణకు మీ వయసు 35 సంవత్సరాలు అనుకుంటే.. మీరు 20 సంవత్సరాలకు కొనుగోలు చేశారని అనుకుందాం. దానికి మీరు రూ.50,000 వార్షిక ప్రీమియం చెల్లిస్తారు. ఈ రూ.50,000 నుంచి దాదాపు రూ.5,000 బీమా కవర్, ఇతర ఖర్చుల కోసం తీసేస్తే మిగిలిన రూ.45,000 ఎంచుకున్న ఫండ్‌లో పెట్టుబడి పెడతాం. ప్రీమియం పంపిణీమీరు ప్రీమియం చెల్లించినప్పుడు ఒక భాగం జీవిత బీమా కవర్ కోసం వెళుతుంది. మిగిలిన భాగం మీరు




ఎంచుకున్న ఫండ్‌లో పెట్టుబడికి పోతుంది. మీ ప్రాధాన్యత ప్రకారం ఈక్విటీ, డెట్ లేదా మిశ్రమ నిధులను ఎంచుకోవచ్చు యూనిట్లను పొందడంపెట్టుబడి పెట్టిన మొత్తాన్ని యూనిట్లుగా మారుస్తారు. ప్రతి యూనిట్ విలువను దానిఆధారంగా నిర్ణయిస్తారు. ఉదాహరణకు, రూ. 100 అనుకుందాం. మీరు రూ. 40,000 పెట్టుబడి పెడితే మీకు 400 యూనిట్లు లభిసాయి. మార్కెట్ పనితీరు ప్రకారం మారుతుంది. మీ యూనిట్ల సంఖ్యను తో గుణించడం ద్వారా మీ ఫండ్ మొత్తం విలువను లెక్కిస్తారు. రూ. 1000కి పెరిగితే, మీ 400 యూనిట్ల విలువ రూ. 4,00,000 అవుతుంది పాలసీదారు మరణిస్తేఒకవేళ పాలసీదారు చనిపోతే నామినీకి మరణానంత ప్రయోజనాలు దక్కు తాయి. హామీ ఇచ్చిన మొత్తం (భీమా మొత్తం) లేదా నిధి విలువ ఏదైనా కావచ్చు. ఏది ఎక్కువైతే అది కావచ్చు లేదా కొన్ని పథకాలలో, అది రెండింటి మొత్తం కావచ్చు. ఉదాహరణకు, బీమా మొత్తం రూ. 5,00,000. ఫండ్ విలువ రూ. 6,00,000 అనుకుందాం. లబ్ధిదారుడు రూ. 6,00,000 (ఏది ఎక్కువైతే అది) లేదా రూ. 11,00,000 (రెండింటి మొత్తం, పాలసీ రకాన్ని బట్టి) పొందవచ్చు. మెచ్యూరిటీ ప్రయోజనంపాలసీ వ్యవధి ముగింపులో మీకు పూర్తి ఫండ్ విలువ లభిస్తుంది. ఉదాహరణకు, మెచ్యూరిటీ సమయంలో రూ. 700 ఉండి 1800 యూనిట్లు ఉంటే మీకు రూ. 12,60,000 అందుతాయి. అదనపు ప్రయోజనాలు లో మీరు టాప్-అప్ ప్రీమియంలను కూడా చెల్లించవచ్చు, దీని వలన మీరు ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. మీ పెట్టుబడిని ఒక ఫండ్ నుండి మరొ క ఫండ్‌కు మార్చవచ్చు. లాక్-ఇన్ వ్యవధి తర్వాత పాక్షిక ఉపసంహరణలు చేయవచ్చు. (కొంత డబ్బును ఉపసంహరించుకోవచ్చు). వల్ల కలిగే ప్రయోజ నాలు ఏమిటిపెట్టుబడి, బీమా కలయికజీవిత బీమా మరియు ఒకే పాలసీలో పెట్టుబడి రెండింటి ప్రయోజనాన్ని అందిస్తుంది. ఇది వేర్వేరు ఉత్పత్తులను కొనుగోలు చేయ వలసిన అవసరాన్ని తొలగిస్తుంది. మార్కెట్-లింక్డ్ రిటర్న్లు డబ్బు మార్కెట్లో ముఖ్యంగా ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడి పెడతారు. ఇవి దీర్ఘకాలికంగా మంచి రాబడిని అందించగలవు. ద్రవ్యోల్బణాన్ని కూడా అధిగమించగలవు. సౌలభ్యంరిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని బట్టి నిధు లను ఎంచుకోవచ్చు. ఎప్పటికప్పుడు నిధులు ఒక ఫండ్ నుంచి మరొక ఫండ్‌కు మారవచ్చు. సాధారణంగా, అటువంటి స్విచ్‌లపై మూలధన లాభాల పన్ను విధించబడదు. పాక్షిక ఉపసంహరణలు సాధ్యమే5 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి పూర్తయిన తర్వాత, అత్యవసర అవసరాల కోసం మీరు మీ నిధి నుండి కొంత డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అయితే, ఇది మీ బీమా కవరేజీని ప్రభావితం చేయవచ్చు. పన్ను ప్రయోజనాలుఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80%జ% కింద మీరు 1.5 లక్షల వరకు ప్రీమియంపై పన్ను మినహాయింపు పొందుతారు. అయితే ప్రీమియం హామీ ఇచ్చిన మొత్తంలో 10% కంటే ఎక్కువ కాదు. మెచ్యూరిటీ సమయంలో అందుకున్న మొత్తం సెక్షన్ 10(10%ఓ%) కింద కూడా పన్ను రహితంగా ఉండవచ్చు.

# లీగ్ మ్యాచ్‌ల నిర్వహణకు ఏకసభ్య కమిటీ హెచ్‌సీఏకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిర్వహణపై ఆరోపణలు వచ్చినందున ఈనెల 28వ తేదీ వరకు సెలక్షన్ కమిటీని ఎంపిక చేయవద్దని హైకోర్టు మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. 2024-26 సంవత్సరాలకు లీగ్ మ్యాచ్‌ల నిర్వహణ పర్యవేక్షణ బాధ్యతలను చూసేందుకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావుకు అప్పగించింది. గతంలో జస్టిస్ లావు నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో జరిగినట్లుగానే ఈసారి జస్టిస్ పి.నవీన్‌రావు ఆధ్వర్యంలో లీగ్ మ్యాచ్‌లు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు హైకోర్టు




న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక మధ్యంతర ఆదేశాలను జారీ చేశారు. హెచ్‌సీఏ ఆర్థిక వ్యవహారాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐతో దర్యాప్తునకు ఆదేశిం చాలంటూ సఫిల్‌గూడ క్రికెట్ అసోసియేషన్ వేసిన పిటిషన్‌లోని ఆరోపణలకు వివరణ ఇవ్వాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను ఈనెల 28వ తేదీకి వాయిదా వేశారు. తదుపరి విచారణ వరకు సెలక్షన్ కమిటీలను ఎంపిక చేయరాదన్నారు.

# వేద కృష్ణమూర్తి వీడ్కోలు

న్యూఢిల్లీ: భారత మహిళల జట్టు మిడిలార్డర్ బ్యాటర్ వేద కృష్ణ మూర్తి క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. 2017 వన్డే వరల్డ్‌కప్, 2020 టీ20 వరల్డ్‌కప్‌ల్లో రన్నరప్‌గా నిలిచిన భారత జట్టులో వేద సభ్యురాలు. కర్ణాటకలోని కడురు అనే చిన్న పట్టణం నుంచి భారత జట్టు జెర్సీని ధరించే స్థాయికి ఎదిగినందుకు సంతోషంగా ఉందని 32 ఏళ్ల వేద పేర్కొంది. 2011లో అరంగేట్రం చేసిన వేద.. భారత్ తరఫున ఐదేళ్ల క్రితమే చివరి మ్యాచ్ ఆడింది. మొత్తంగా తన కెరీర్‌లో 48 వన్డేల్లో 829, 76 టీ20ల్లో 875 రన్స్ సాధించింది.



# టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టండి

హైదరాబాద్: ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. అవుతుంది పాలసీదారు మరణిస్తేఒకవేళ పాలసీదారు చనిపోతే నామి నీకి మరణానంత ప్రయోజనాలు దక్కు తాయి. హామీ ఇచ్చిన మొత్తం (భీమా మొత్తం) లేదా నిధి విలువ ఏదైనా కావచ్చు. ఏది ఎక్కువైతే అది కావచ్చు లేదా కొన్ని పథకాలలో, అది రెండింటి మొత్తం కావచ్చు. ఉదాహరణకు, బీమా మొత్తం శుక్రవారం సచివాలయంలో తైవాన్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ (టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వల్పకాలంలోనే టెక్స్‌టైల్ రంగంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగిందని, రాష్ట్ర పారిశ్రామిక జీఎస్‌వీఏ 2024-25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు.



ఇందులో టెక్స్‌టైల్ రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.


## సినిమా సక్సెస్ అనేది ఒక్కరితో వచ్చేది కాదు

# ఫెయిల్యూర్ కూడా అంతే



సినిమా అంటే హీరోహీరోయిన్ మాత్రమే కాదు. కథ నుంచి ఆర్టిస్ట్‌ల వరకూ వెనక చాలా మందే ఉంటారు. సినిమా హిట్ అయితే క్రెడిట్ హీరోకి ఇస్తారు.. ఫెయిల్యూర్‌ను మాత్రం హీరోయిన్‌పై రుద్దేస్తారు. పైగా ఐరెన్ లెగ్ అనే ట్యాగ్‌లు కూడా ఇస్తారు. ఇదే మాట హీరోలను ఎందుకు అనలేకపోతున్నారు' అంటూ తన కెరీర్ బిగినింగ్ డేస్‌ను గుర్తు చేసుకున్నారు శుతీహాసన్. ఒక్క సినిమా చేస్తే చాలనుకుని వచ్చి హీరోయిన్‌గా స్థిరపడిపోయానని చెబుతున్నారు శ్రుతీహాసన్‌ఆమె మల్టీటాలెంటెడ్ పర్సన్ అన్న సంగతి తెలిసిందే. నటిగానే కాకుండా, గాయనిగా, సంగీత దర్శకురాలిగా నిరూపించుకున్నారు. అంతే కాదు.. ఆమెకు రచన, దర్శకత్వం పైన కూడా మక్కువ ఉంది. ఇప్పటికే పలు పాటలు, కవితలు రాశారు. ఇక దర్శకత్వం ఒకటే మిగిలి ఉంది. సినిమా విషయానికొస్తే త్వరలో 'కూలీ' ( సినిమాతో ప్రేక్షకులను పలకరించనుంది శ్రుతీ. ఇప్పుడామె అగ్ర కథానాయిక. కానీ ఒకప్పుడు ఐరెన్ లెగ్ అనే ట్యాగ్‌తో పిలవబడిన నటి. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్ బిగినింగ్ డేస్ గురించి చెప్పుకొచ్చారు. 'నేను కమల్ హాసన్ కూతురు అనే బ్యాగ్రౌండ్‌తో వచ్చినా.. స్వతహానే ఎదిగాను. నాన్న స్టార్‌డమ్ నేను ఇండస్ట్రీలోకి రావడం వరకే ఉపయోగించుకున్నా. ఆ తర్వాత నా దారి నేనే వెతుకున్నా. ప్రతి ఒక్కరిలో ఓ టాలెంట్ ఉంటుంది. ఎవరి ప్రత్యేకతలు వారివి. పోలికలు ఉండకూడదు. నేను ఒక్క సినిమాలో నటిస్తే చాలనుకుని వచ్చా. ఇప్పుడు ఇండస్ట్రీలోకి వచ్చి 15 ఏళ్లు, 40కి పైగా చిత్రాలు పూర్తి చేశా. నటిని కావాలనే ఆలోచన నాకు ఎప్పుడూ లేదు. దర్శకత్వం, రచన అంటే ఇష్టం. నా కథలను నేనే ఎంపిక చేసుకునేదాన్ని. సంతకం చేసిన తర్వాత నాన్నతో చెప్పేదాన్ని. నా పేరెంట్స్ ఎప్పుడూ నా నిర్ణయాలను తప్పుపట్టలేదు' శ్రుతీహాసన్ చెప్పారు. 'గబ్బర్ సింగ్' కంటే ముందు తెలుగులో నటించిన రెండు చిత్రాలు 'అనగనగా ఓ ధీరుడు', 'ఓ మై ఫ్రెండ్' ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నాయి. అది నా వల్ల జరిగిన నష్టం కాదు. నాకు చెప్పిన కథతో నటించుకుంటూ వెళ్లాను. ఆ సినిమా ఫ్లాప్ కావడంతో నాపై ఐరన్ లెగ్ అనే ముద్ర వేశారు. ఒక సినిమా సక్సెస్, ఫెయిల్యూర్ ఏ ఒక్కరి చేతిలో ఉండదు. హిట్ అయితే హీరో వల్ల అని, ఫెయిల్ అయితే మీరోయిన్ వల్లే అని కామెంట్స్ చేస్తారు. ఆ తర్వాత పవన్ కల్యాన్‌తో 'గబ్బర్ సింగ్' చేశా. అది ఎంత పెద్ద హిట్టో తెలిసిందే. అప్పుడు ఐరన్ లెగ్ శ్రుతీ కాస్త గోల్డెన్ లెగ్ అయిపోయింది. అలా రెండు రకాల మాటలు ఎలా మాట్లాడతారో ఇప్పటికీ నాకు అర్థం కాదు. కామెంట్ చేసే వల్ల ఆలోచన తీరు ఇలాగే ఉంటుందనుకున్నా. దయచేసి నా కాళ్ల ను నాకు వదిలేయండి. విమర్శలు, ప్రశంసలు నాకొద్దు. అప్పట్లో నేను నటించిన '3' సినిమా సక్సెస్ కాలేదు. నేనెంతో కష్టపడి చేసిన సినిమా హిట్ అవ్వనందుకు చాలా బాధపడ్డా. అదే సినిమా ఇప్పుడు వస్తే బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుంది. 'వై దిస్ కొలవెరి' పాట కంటే కూడా సినిమానే పెద్ద హిట్ అవుతుంది' అన్నారు శ్రుతీ.

## మీ రూల్స్ ఎవరికి చెప్పారు ఎక్కడ పెట్టారు



ఇండియన్ చిత్రాలకు ఓవర్సీస్‌లో క్రేజ్ ఎక్కువ. అందులోనూ తెలుగు చిత్రాలకు మరీ ఎక్కువ. తాజాగా పవన్ కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' ఓవర్సీస్‌లో భారీ స్థాయిలో విడుదలైంది. అభిమానులు ప్రతి చోటా కోలాహలం చేశారు. అయితే అభిమానుల చేష్టలు కొన్ని సందర్భాల్లో మంచిగా ఉన్నా.. పలు సందర్భాలో పరువు తీసే విధంగా ఉంటాయి. యూకేలోని సినీ వరల్డ్ థియేటర్‌లోఫాన్స్ చేసిన హంగామా ట్రోలింగ్‌కు గురైంది. 'హరిహర వీరమల్లు' చిత్రం ప్రొజెక్షన్ జరుగుతుండగా ఆ అభిమాని సృష్టించిన హంగామా ఇంటర్‌నెట్ అంతా వైరల్ అయింది. ఇప్పుడిది హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 25న లండన్‌లోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో హరిహర వీరమల్లు చిత్రం షో జరుగుతోంది. తొలిరోజే లండన్ సమీప ప్రాంతాల అభిమానులు అంతా ఆ థియేటర్‌కి చేరుకున్నారు. తమ అభిమాన హీరోని తెరపై చూడగానే ఉత్సాహం ఆపుకోలేక రంగు కాగితాలు స్క్రీన్ పై చల్లుతూ ఎంజాయ్ చేశారు.అయితే విదేశాల్లో థియేటర్లు నిబంధనలకు లోబడి ఉంటాయి. కాన్ఫెట్టిను (రంగు కాగితాలు)థియేటర్‌లో వాడాలంటే ముందుగా థియేటర్ యాజమాన్యం అనుమతి పొందాలి. కానీ అక్కడి అభిమానులు అనుమతి తీసుకోకుండానే సందడి చేయడంతో థియేటర్ సిబ్బంది తీవ్రంగా స్పందించారు. వెంటనే సినిమా స్క్రీనింగ్ నిలిపివేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'థియేటర్ ఏది చేసినా చెల్లదు. ఇక్కడ నిబంధనలు కఠినంగా ఉంటాయి. మీరు ఏదైనా చేయాలంటే ముందు అనుమతి కావాలి' అని సిబ్బంది స్పష్టంగా చెప్పినట్లు ఆ వీడియో ద్వారా తెలుస్తోంది. దీనికి ఫ్యాన్స్ కౌంటర్ ఇచ్చారు 'ఇలాంటి రూల్స్ ఉన్నాయని థియేట ర్‌లో ఎక్కడా బోర్డ్‌లు కనిపించలేదు' అని వాదించారు.ఇప్పుడీ విషయంపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు 'థియేటర్ సిబ్బంది సరిగ్గా స్పందించారు' అంటుంటే, మరికొందరు "అభిమానులు అత్యుత్సాహం వల్ల ఇతరులకు అసౌకర్యం కలిగింది" అని విమర్శిస్తున్నారు. ఇందులో 'ఇది ఇండియా కాదు' అనే మాట ఇప్పుడు ట్రెండింగ్ ట్యాగ్‌గా మారింది.


## ఫిల్మ్ ఛాంబర్‌కు ఎన్నికలు నిర్వహించాలి



షెడ్యూల్ ప్రకారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌కు ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే పోరాటం చేస్తామని పలువురు నిర్మాతలు హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రొడ్యూసర్స్ సెక్టార్ మాజీ అధ్యక్షుడు డా.ప్రతాని రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నిర్మాతలు కె.ఎస్.రామారావు, అశోక్ కుమార్, బసిరెడ్డి, మోహన్ గౌడ్, విజయేందర్ రెడ్డితోపాటు సి.కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.ఎస్.రామారా వు మాట్లాడుతూ 'తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌కు 50 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. ఇలాంటి గొప్ప అసోసియేషన్‌ను క్రమశిక్షణ ప్రకారం కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా. అధ్యక్షులు భరత్ భూషణ్‌కి, ఇతర సభ్యులకు షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని అన్నారు. సి.కల్యాణ్ మాట్లాడుతూ' ఈనెల 30న జరగాల్సిన ఈసీ మీటింగ్‌ను తిరుపతిలో నిర్వహిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని, న్యాయపరంగా పోరాటం చేస్తామని' అన్నారు. అశోక్ కమార్ మాట్లాడుతూ 'ఈసీ మీటింగ్‌లో అంబికా ప్రసాద్ అనే ఒక చిన్న డిస్ట్రిబ్యూటర్ చెప్పాడని ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రస్తుతసభ్యులకు షెడ్యూల్ ప్రకారం కమిటీ నాయకులు చెప్పడం ఆశ్చర్యంగా ఉంది' అని అన్నారు. ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ 'ఇండస్ట్రీలోని ప్రతి స్టార్‌కు, ప్రొడ్యూసర్‌కు ఇందులో సభ్యత్వం ఉంది. అలాంటి తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో నిరంకుశంగా మేమే కొనసాగుతాం అనడం కరెక్ట్ కాదు. ఎన్నికల నిర్వహణ విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలవబోతున్నాం. అలాగే మన ఎంపీలతోనూ పార్లమెంట్‌లో ఈ విషయాన్ని ప్రస్తావింపజేస్తాం' అని అన్నారు.

## రెండు సమోసాలు తిని ఆ సినిమాను

### విజయ్ దేవరకొండ రిజెక్ట్ చేశాడు : గౌతమ్ తిన్ననూరి



టాలీవుడ్ నుంచి వచ్చిన క్లాసిక్ చిత్రం మళ్ళీ రావా సినిమాను విజయ్ దేవరకొండ రిజెక్ట్ చేసినట్లు తెలిపాడు ఈ సినిమా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. ఆయన దర్శకత్వంలో తాజాగా రాబోతున్న చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో గౌతమ్ మాట్లాడుతూ.. తన మొదటి సినిమా మళ్ళీ రావా సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమాలో మొదట కథానాయకుడిగా గౌతమ్ విజయ్‌ని అనుకున్నాడట. అయితే ఈ సినిమా కథ విజయ్‌కి చెప్పినప్పుడు రెండు సమోసాలు తిని నాకేమి ఎక్కట్లేదు బాస్.. నేను వెళుతున్నాను అంటూ విజయ్ వెళ్లిపోయాడు. దాంతో ఆ సినిమాను సుమంత్‌తో తీశాను. ఈ చిత్రం తర్వాత మంచి హిట్ అయ్యింది. అయితే ఆ తర్వాత విజయ్‌తో చేయాలని ఎప్పటినుంచో ఉంది. ఒకరోజు విజయ్ నాకు కాల్ చేసి మనం సినిమా చేద్దాం ఏ కథ ఉన్నా ఒకే అని చెప్పాడు అలా కింగ్‌డమ్ తెరకెక్కిందంటూ గౌతమ్ చెప్పుకోచ్చాడు.మళ్లీరావా విషయానికి వస్తే.. అక్కినేని సుమంత్ హీరోగా ఆకాంక్ష సింగ్ ఆకాంక్ష సింగ్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం 2017లో విడుదలై మంచి హిట్‌ను అందుకుంది. ఆకాంక్ష సింగ్‌సమో సాలు తిని ఈ చిత్రంతో తెలుగు సినిమాకు ఎంట్రీ ఇచ్చింది. శ్రావణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. వరుస పరజయాలతో సతమతవవుతున్న సుమంత్ మళ్ళి రావాతో సూపర్ హిట్ అందుకున్నాడు


## మా బాలయ్య బంగారం




తన అభిమానులు ఆపదలో ఉంటే తట్టుకోలేరు నందమూరి బాలకృష్ణ. సమాచారం ఇలా అందుకోవడం చాలు.. ఠక్కున తానున్నానని భరోసా ఇస్తూ సాయం చేస్తారు బాలకృష్ణ. ఇటీవల తన అభిమాని ఒకరు అనారోగ్యానికి గురైతే.. మా మంచి బాలయ్య చొరవ తీసుకుని మరీ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాయం అందేలా చేశారు. ఆ వివరాలు ఇలా..కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన బద్రి స్వామి అనే వ్యక్తి.. నందమూరి బాలకృష్ణకు వీరాభిమాని. ఇటీవల కాలంలో బద్రి స్వామి అనారోగ్యానికి గురయ్యాడు. కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స చేయించుకునేందుకు అతడు ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న నందమూరి బాలకృష్ణ తన అభిమాని బద్రి స్వామికి చికిత్స అందించేందుకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అతడికి 10 లక్షల రూపాయలు అందేలా చొరవ చూపారు.చికిత్సకు 20 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. ఆర్థిక సమస్యల కారణంగా చికిత్స చేయించుకోలేక బద్రి స్వామి ఇబ్బంది పడ్డాడు. ఈ విషయాన్ని ఆదోని నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు బాలయ్య దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన బాలకృష్ణ ప్రభుత్వం ద్వారా 10 లక్షలు ఎల్‌ఓసి మంజూరు చేయించారు. సంబంధిత ఎల్‌ఓసి మంజూరు పత్రాన్ని బాలకృష్ణ సతీమణి వసుంధర అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు ఆదోని అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు. అభిమాని అనారోగ్యంతో ఉండటం చికిత్స చేయించుకోలేక ఆపదలో ఉండటాన్ని గుర్తించి స్పందించి సహాయం అందించడం పట్ల బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు

## 'వార్ 2'లో నేను లేకపోవడానికి

## కారణం అదే : వాణీ కపూర్



బాలీవుడ్ స్టార్ బ్యానర్ యష్ రాజ్ ఫిల్మ్ష్ నుంచి ప్రతిష్టాత్మక స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2' 2019లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'వార్' సినిమాకి ఇది సీక్వెల్. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్‌తో పాటు, టాలీవుడ్ సంచలనం జూనియర్ ఎన్టీఆర్, నటి కియారా అద్వానీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా మొదటి పార్ట్‌లో నటించిన బాలీవుడ్ నటి వాణీ కపూర్ వార్ 2లో చేయకపోవడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.నా పాత్ర వార్ పార్ట్ 1లోనే ముగిసిపోయింది. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్, టైగర్ ష్రాఫ్ నేను ఈ ముగ్గురం సీక్వెల్‌లో లేము. నేను, టైగర్ ఇద్దరం 'వార్'లో చనిపోయాము. కాబట్టి టైగర్ తిరిగి వస్తే, నేను కూడా తిరిగి వస్తానంటూ చెప్పుకోచ్చింది వాణీ కపూర్. వాణీ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా రాబోతున్న 'మండల మర్డర్స్' అనే వెబ్ సిరీస్‌లో కీలక పాత్రల్లో నటిస్తుంది.

## ఆమె లేకపోతే నేను లేను




కన్నడ చిత్రపరిశ్రలో అత్యంత డిమాండ్ ఉన్న హీరోలలో ఉపేంద్ర ఒకరు. నటుడిగానే కాకుండా రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా తనదైన ముద్రవేశారు. విభిన్న కంటెంట్ చిత్రాలతో ఇండస్ట్రీలో సక్సెస్ అయ్యారు. ఎ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఉపేంద్ర ఇప్పుడు వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అటు హీరోగా.. ఇటు దర్శకుడిగా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలను రూపొందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. సినిమాల్లో తనకు స్ఫూర్తి, గాడ్ ఫాదర్ ఎవరనే విషయాన్ని వెల్లడించారు ఉప్పీ. శుక్రవారం బెంగుళూరులో జరిగిన దివంగత హీరోయిన్ సరోజా దేవి సంతాప సభలో పాల్గొన్న ఉప్పీ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా ఉప్పీ మాట్లాడుతూ సరోజా దేవి లేకపోతే ఈరోజు తాను ఇండస్ట్రీలో లేకపోయేవాడినని అన్నారు. " నేను దర్శకత్వం వహించిన ఎ సినిమా విడుదలకు సెన్సార్ సమస్య వచ్చింది. ఆమె లేచి నిలబడి నన్ను చూసి చప్పట్లు కొడుతూ నేను తీసిన ఎ సినిమాపై ప్రశంసలు కురిపించారు. ఆమె మా సినిమాను సెన్సార్ చేసింది. నేను ఆమె ను కలిసినప్పుడల్లా, నువ్వు ే నేను హీరో అయ్యేవాడిని కా దని నే ను ఆమెకు చెప్పేవాడిని. ఆమె నా కెరీర్‌లో నాకుమద్దతు ఇచ్చినదేవతామూర్తి" అని అన్నారు